




# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — PEN POWER TELUGU DAILY — ప్రశ్నించడం మన హక్కు








సంపుటి : 11 సంచిక :115 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 28 డిసెంబర్ 2024 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :115 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 28 DECEMBER 2024 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada,Visakhapatnam, Ongole Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur


# దారిపొడవునా జననేతకు ఘన స్వాగతం

## ముగిసిన వైయస్ జగన్ వైయస్ఆర్ జిల్లా పర్యటన

వైయస్ఆర్ జిల్లా: నాలుగు రోజుల వైయస్ఆర్ జిల్లా పర్యటన ముగించుకుని బెంగళూరు రోడ్డు మార్గంలో వెళ్తున్న మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ కు దారిపొడవునా కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు స్వాగతం పలికారు. వైయస్ఆర్ జిల్లా పులివెందుల%-%బెంగళూరు మార్గంలోని పల్లెల జనమంతా రోడ్డుపైకి వచ్చేశారు.. జై జగన్ అంటూ నినాదాలు చేశారు.. తమ అభిమాన నాయకుడు,వైయస్ఆర్ సీపీ అధ్యక్షులు వైయస్ జగన్ ఆ రహదారిలో వెళ్తున్నారని తెలుసుకుని ఆయా గ్రామాల వద్ద రోడ్డుపై తిష్ట వేశారు.. దారి పొడువునా జననేతకు బ్రహ్మరథం పట్టారు. వారి అభిమానానికి ముగ్దుడైన వైయస్ జగన్ సైతం ఏ ఒక్కరినీ నిరాశ పరచకుండా అందరినీ పలకరిస్తూ, సెల్ఫీలు దిగుతూ, అభివాదం చేస్తూ ముందుకు సాగారు. మార్గం మధ్యలో ఆయా గ్రామాల్లో నేతలందరినీ పేరు పేరునా పలకరిస్తూ ముందుకు సాగారు. అంబకపల్లి క్రాస్, దొరిగల్లు, ముదిగుబ్బ, కట్టకిందపల్లె, బత్తలపల్లి టోల్ ప్లాజా, రాప్తాడు, చెన్నేకొత్తపల్లి క్రాస్, గుట్టూరు క్రాస్, సోమందేపల్లె, కొడికొండ చెక్ పోస్ట్ వద్ద ప్రతీ చోటా తనను చూసేందుకు, కలిసేందుకు వచ్చిన వారందరినీ పలకరిస్తూ బెంగళూరు వెళ్ళారు.



# ఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

- ఢిల్లీ చేరుకున్న చంద్రబాబు
- మన్మోహన్ కు నివాళి అనంతరం మీడియాతో మాట్లాడిన సీఎం
- దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం



పెన్ పవర్ డెస్క్:ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పార్థివదేహానికి నివాళులు అర్పించారు. చంద్రబాబుతో పాటు కేంద్ర మంత్రులు కింజరాపు రామ్మోహన్ నాయుడు, డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ ఎంపీలు కేశినేని చిన్ని, డాక్టర్ బైరెడ్డి శబరి కూడా మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. అనంతరం, మన్మోహన్ కుటుంబ సభ్యులను చంద్రబాబు పరామర్శించారు.అనంతరం

వివరాలు 2లో..

# ఏపీలో రద్దీగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయాలు




- ఏపీలో పెరగనున్న రిజిస్ట్రేషన్ చార్జీలు
- తొలుత జనవరి 1 నుంచి ధరలు పెంచాలనుకున్న కూటమి సర్కారు
- ఇంకా కసరత్తులు కొనసాగుతుండడంతో ఆ నిర్ణయం వాయిదా
- ఈ నేపథ్యంలో, రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు భారీగా వస్తున్న ప్రజలు

పెన్ పవర్ డెస్క్:ఏపీలో రిజిస్ట్రేషన్ చార్జీలు పెరగనున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే చార్జీల పెంపుదలపై ప్రతిపాదనలను అధికారులు ప్రభుత్వం ముందుంచారు. జనవరి 1 నుంచి కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలను అమలు చేయాలని

వివరాలు 2లో..

# విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ ధర్నాలు..

## చంద్రబాబుపై పెద్దిరెడ్డి ఫైర్

- రూ. 15,485 కోట్ల భారం మోపారంటూ వైసీపీ మండిపాటు
- విద్యుత్ ఛార్జీలు పెంచబోమని చంద్రబాబు హామీ ఇచ్చారన్న పెద్దిరెడ్డి
- ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న ఉచిత విద్యుత్ కు కూడా మంగళం పలుకుతున్నారని ఆగ్రహం




పెన్ పవర్ డెస్క్:విద్యుత్ ఛార్జీల పెంపుపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు ధర్నా కార్యక్రమా లు చేపట్టారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన ఆరు నెలలకే ప్రజలపై రూ. 15,485 కోట్ల భారం మోపారని వైసీపీ నేతలు మండిపడుతున్నారు. అన్ని నియోజక వర్గ కేంద్రాల్లోని విద్యుత్ కార్యాలయాల ఎదుట ధర్నాలు చేపట్టారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుంగనూరులో మాట్లాడుతూ... విద్యుత్ బిల్లుల బాదుడుతో ప్రజలను ప్రభుత్వం దోచుకుంటోందని విమర్శించారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని... ఇచ్చిన హామీ మేరకు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని అన్నారు. విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోగా... రూ. 15,485 కోట్ల బాదుడుకి చంద్రబాబు శ్రీకారం చుట్టారని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కు కూడా మంగళం పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి ఉచిత విద్యుత్ ను కొనసాగించాలని డిమాండ్ చేశారు.

# చంద్రబాబును పవన్ ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారు?



- కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుకుంటూ పోతోందన్న రోజా
- పెంచిన ఛార్జీలను తగ్గించే వరకు పోరాటం ఆగదని వ్యాఖ్య
- ఎన్నికల హామీలను చంద్రబాబు మర్చిపోయారని విమర్శ

పెన్ పవర్ డెస్క్:విద్యుత్ ఛార్జీల పెంపును నిరసిస్తూ వైసీపీ ఈరోజు నిరసన బాట పట్టిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా మాజీ మంత్రి రోజా మాట్లాడుతూ...

వివరాలు 2లో..

# పేర్ని నాని భార్య జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వు

- గౌడౌన్ లో రేషన్ బియ్యం మాయమైన కేసు
- జయసుధతో పాటు గోడౌన్ మేనేజర్ పై కేసు నమోదు
- ఈ నెల 30న తీర్పును వెల్లడిస్తామన్న న్యాయమూర్తి



పెన్ పవర్ డెస్క్:రేషన్ బియ్యం మాయమైన కేసులో మాజీ మంత్రి పేర్ని నాని భార్య జయసుధ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ పై మచిలీపట్నంలోని 9వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో వాదనలు ముగిశాయి. జయసుధ తరపున సీనియర్ న్యాయవాది

వివరాలు 2లో..

# తెలంగాణ నేతల లేఖలకు టీటీడీ అనుమతి

## వారానికి 2 రోజులు సిఫార్సు లేఖలకు చాన్స్

## కీలక నిర్ణయం తీసుకున్న దేవస్థాన బోర్డు



పెన్ పవర్ డెస్క్:తెలంగాణ ప్రజాప్రతినిధులకు తిరుమల తిరుపతి దేవస్థాన బోర్డు శుభవార్త చెప్పింది. వారానికి రెండు రోజుల పాటు తెలంగాణ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రుల లేఖలను అనుమతించనున్నట్టు పేర్కొంది. ఏపీలో గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేల లేఖలను పెద్దగా పట్టించుకోలేదు. దీంతో ఇక్కడి మంత్రులు, ఎమ్మెల్యేలు శ్రీవారి దర్శనానికి

వివరాలు 2లో..

# ధర్నాలు ఎందుకు చేస్తున్నారని ప్రజలే జగన్ ను నిలదీస్తున్నారు

- విద్యుత్ చార్జీలు పెంచారంటూ ధర్నాలు చేపడుతున్న వైసీపీ
- జగన్ 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి
- చంద్రబాబు చేసిన అభివృద్ధిని జగన్ జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శలు



పెన్ పవర్ డెస్క్:ఏపీలో కూటమి ప్రభుత్వం విద్యుత్ చార్జీల బాదుడుతో ప్రజలపై భారం మోపుతోందని వైసీపీ ధర్నాలు, ఆందోళనలు చేపడుతుండడం పట్ల మంత్రి గుమ్మిడి సంధ్యారాణి స్పందించారు. చంద్రబాబు చేసిన అభివృద్ధిని జగన్ జీర్ణించుకోలేకపో తున్నారని విమర్శించారు.

వివరాలు 2లో..

# మన్మోహన్ కు కడసారి వీడ్కోలు పలికిన సోనియా

- మొన్న రాత్రి కన్నుమూసిన మన్మోహన్ సింగ్
- నిన్న మన్మోహన్ నివాసానికి వచ్చిన సోనియా, రాహుల్
- మన్మోహన్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛం ఉంచిన సోనియా



పెన్ పవర్ డెస్క్:కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్ పర్సన్, రాజ్యసభ సభ్యురాలు సోనియా గాంధీ ఢిల్లీలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించారు. సోనియా గాంధీ

వివరాలు 2లో..

# కుమార్తె వచ్చాకే మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

- మొన్న రాత్రి కన్నుమూసిన మన్మోహన్ సింగ్
- అమెరికా నుంచి బయల్దేరిన కుమార్తె
- అర్ధరాత్రి తర్వాత భారత్ చేరుకునే అవకాశం
- మన్మోహన్ అంత్యక్రియలు నేడు జరుగుతాయన్న కాంగ్రెస్ వర్గాలు



పెన్ పవర్ డెస్క్:భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి ఢిల్లీలోని ఎయిమ్స్ లో చేరిన కాసేపటికే తుది శ్వాస విడవడం తెలిసిందే. రెండు పర్యాయాలు ప్రధానిగా పనిచేసిన మన్మోహన్ ఇక లేరన్న వార్త తెలిసి యావత్ భారతావని విచారంలో మునిగిపోయింది. మన్మోహన్ భౌతికకాయం ప్రస్తుతం ఢిల్లీలోని నివాసంలో ఉంది. ఆయనకు పూర్తిస్థాయి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయన పార్థివదేహం పై జాతీయ పతాకాన్ని కప్పి ఉంచారు. కాగా, మన్మోహన్ సింగ్ కుమార్తెల్లో

వివరాలు 2లో..

# వైసీపీకి రాజీనామా చేసిన మాజీ ఐఏఎస్ ఇంతియాజ్ అహ్మద్

- వైసీపీకి మరో గట్టి దెబ్బ
- కర్నూలు ఇన్చార్జి ఇంతియాజ్ అహ్మద్ రాజీనామా
- ఇక రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటన

వివరాలు 2లో..



# ఆ ధర్నాలేవో జగన్ ఇంటి ముందు చేయండి



- విద్యుత్ చార్జీలు పెంచారంటూ ధర్నాలు చేస్తున్న వైసీపీ నేతలు
- జగన్ హయాంలో 9 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారన్న మంత్రి నిమ్మల
- తానే చార్జీలు పెంచి తానే ధర్నా చేస్తున్న వ్యక్తి జగన్ అంటూ విమర్శలు

వివరాలు 2లో..

# తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు

## కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

- తెలంగాణ ప్రజాప్రతినిధులు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదన్న మంత్రి
- చంద్రబాబుతో మాట్లాడగా సానుకూలంగా స్పందించారని వెల్లడి
- తెలంగాణ నుంచి టీటీడీకి అధిక ఆదాయం వస్తోందన్న తెలంగాణ మంత్రి



పెన్ పవర్ డెస్క్:గత వైసీపీ ప్రభుత్వం మొదలు నేటి వరకు తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆమె నేడు శ్రీశైలం భ్రమరాంబ సహిత మల్లికార్జునస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# పరిశోధనల విజయానికి ఒక దేశం ఒక సభ్యత్వం

భారత కేంద్ర ప్రభుత్వం ఇటీవల భారతదేశ పరిశోధనా విద్యార్థుల కోసం ఒక వినూత్న పథకాన్ని ఆమోదించింది, ది వన్ నేషన్, వన్ సబ్‌స్క్రిప్షన్ (ఓఎన్ఓఎస్) స్కీమ్. ఈ చొరవ భారతదేశంలో పండితుల పరిశోధనను యాక్సెస్ చేయడం మరియు భాగస్వామ్యం చేయడంలో ప్రాథమిక మార్పును సూచిస్తుంది. ఐక్యరాజ్యసమితి యూనివర్సల్ డిక్లరేషన్ ఆఫ్ హ్యూమన్ రైట్స్‌లోని ఆర్టికల్ 27లో పొందుపరచబడిన సూత్రం - బహిరంగ ప్రాప్యతను సాధించడానికి సార్వత్రిక మరియు సమానమైన విధానానికి ఇది ఒక ముఖ్యమైన అడుగు.

దేశంలోని విద్యార్థులకు పరిశోధనాత్మక వ్యాసాలు/ పత్రికలను మరింత సులభంగా అందించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం వినూత్న పథకాన్ని ఆమోదించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన ఇటీవల జరిగిన కేంద్ర క్యాబినెట్ సమావేశంలో 'వన్ నేషన్ -వన్ సబ్‌స్క్రిప్షన్' పథకానికి ఆమోద ముద్ర వేశారు. దీనివల్ల పరిశోధనాత్మక వ్యాసాలు/జర్నల్స్ కోసం వివిధ వేదికల్లో చందాలు తీసుకోవాల్సిన అవసరం ఉండదు. ఒకే సభ్యత్వంతో 30 అంతర్జాతీయ పబ్లిషర్లు ప్రచురించిన వేలాది జర్నల్స్‌ను యాక్సిస్ చేసుకోవచ్చు.

**ఒక దేశం ఒక సభ్యత్వం**

ఓఎన్ఓఎస్ పథకం యొక్క భావన మొదట జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2020లో ప్రవేశపెట్టబడింది మరియు ఇటీవలే మూడు సంవత్సరాలకు, అంటే 2025, 2026 మరియు 2028కి క్యాబినెట్ ఆమోదం పొందింది. పరిశోధన కోసం వివిధ అకడమిక్ జర్నల్‌లకు అతుకులు లేకుండా యాక్సెస్ అందించడం ఈ ప్రణాళిక. పండితులు, మరియు విద్యావేత్తలు ఇంకా, ఓఎన్ఓఎస్ తో ప్రభుత్వం వివిధ రంగాలలోని అకడమిక్ లేదా రీసెర్చ్ జర్నల్‌లకు సంబంధించి టైర్-1, టైర్-2 %ు% టైర్-3 నగరాల మధ్య యాక్సెసిబిలిటీ అంతరాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుంది.

**రెగ్యులేటరీ అథారిటీ ఇన్ఫ్లిబినెట్**

ఓఎన్ఓఎస్ కోసం నియమించబడిన రెగ్యులేటరీ అథారిటీ ఇన్ఫర్మేషన్ అండ్ లైబ్రరీ నెట్‌వర్క్ సెంటర్ , ఇది యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యు జి సి) కింద స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ .

**ఓఎన్ఓఎస్ యొక్క లక్షణాలు మరియు ప్రయోజనాలు**

1. ఓఎన్ఓఎస్ సుమారు 13,000 ప్రముఖ పరిశోధన మరియు అకడమిక్ జర్నల్‌లకు 30 అంతర్జాతీయ ప్రచురణల నుండి యాక్సెస్‌ను అందజేస్తుంది, వీటిని ప్రభుత్వం ఎంపిక చేస్తుంది. ఇది ఉన్నత విద్య మరియు పరిశోధనలో భారతదేశం యొక్క అకడమిక్ ఎక్సలెన్స్‌ని పెంచుతుంది. ఎంచుకున్న ప్రచురణలలో భాగమని భావిస్తున్న కొన్ని ప్రముఖ పేర్లలో ఎల్సెవియర్, స్ప్రింగర్ నేచర్, విలే బ్లాక్‌వెల్, టేలర్ %ు% ఫ్రాన్సిస్ మరియు ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ ప్రెస్ ఉన్నాయి.

2. ఈ పథకం యూనివర్శిటీలు, సంస్థలు మరియు లైబ్రరీల యొక్క సంప్రదాయ 'చెల్లించండి-చదవడానికి' నమూనాల అవాంతరాన్ని తగ్గిస్తుంది, నిర్దిష్ట జర్నల్‌లను చదవడానికి అధిక మొత్తంలో డబ్బును అడుగుతుంది, తద్వారా యాక్సెసిబిలిటీ గ్యాప్‌ని పెంచడానికి దోహదపడుతుంది. దీనిని పరిష్కరించడానికి, ఓఎన్ఓఎస్ సుమారు 6300 ఉన్నత-విద్యా సంస్థలను కవర్ చేస్తుంది, ఉన్నత-నాణ్యత గల విద్యా వనరులకు ప్రజాస్వామ్యబద్ధమైన ప్రాప్యతతో హెచ్ ఈ ఐ లను శక్తివంతం చేయడానికి సుమారు 1.8 కోట్ల మంది పరిశోధనా పండితులు మరియు విద్యావేత్తలకు ప్రయోజనం చేకూరుస్తుంది.

3. ఓఎన్ఓఎస్ ద్వారా, హెచ్ ఈ ఐలకు సహేతుకమైన మరియు ప్రామాణికమైన సబ్‌స్క్రిప్షన్ ఫీజులో మొత్తం కంటెంట్‌కు యాక్సెస్‌ను అందించడం ద్వారా జర్నల్ డూప్లికేషన్ మరియు అన్యాయమైన ధరల వంటి అనైతిక పద్ధతులను నిర్మూలించడం కూడా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**ఓఎన్ఓఎస్ ను ఎలా యాక్సెస్ చేయవచ్చు**

పథకం కోసం దరఖాస్తు చేసుకునే ఖచ్చితమైన ఆకృతిపై ప్రభుత్వం ఎటువంటి స్పష్టత ఇవ్వనప్పటికీ, ఓఎన్ఓఎస్ పథకం ఇన్ఫ్లిబినెట్ ద్వారా నిర్వహించబడే పూర్తి డిజిటల్ ఓఎన్ఓఎస్ ప్లాట్‌ఫారమ్ ద్వారా అమలు చేయబడుతుందని వెల్లడించింది , దీని పనితీరు జనవరి 1, 2025 నుండి ప్రారంభమవుతుంది. కాబట్టి, పథకం యొక్క ప్రయోజనాలను పొందేందుకు ఆసక్తి ఉన్న పరిశోధకులు, పండితులు మరియు అధ్యాపకులందరూ తమ ఆశలను అలాగే ఉంచుకోవచ్చు.

**ఓఎన్ఓఎస్ ఒక ఉత్తేజకరమైన ఆవిష్కరణ**

ఎవరైనా ఉన్నత చదువులు/పరిశోధనా పనిని అభ్యసిస్తున్నట్లయితే లేదా రాబోయే సంవత్సరాల్లో అదే విధంగా చేయాలని ప్లాన్ చేస్తున్నట్లయితే, ఓఎన్ఓఎస్ అనేది ఒక ప్రకాశవంతమైన మరియు ఉత్తేజకరమైన ఆవిష్కరణ. ఈ సబ్‌స్క్రిప్షన్ మీకు డబ్బును మాత్రమే కాకుండా మీ సమయాన్ని కూడా ఆదా చేస్తుంది, ప్రపంచంలోని అత్యుత్తమ పరిశోధనలకు సులభంగా వన్-స్టాప్ యాక్సెస్ ఇస్తుంది.

భారతదేశం అంతటా ఉన్నత విద్యా సంస్థల విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్‌లు మరియు అధ్యాపకులు ఓఎన్ఓఎస్ పథకం నుండి ప్రయోజనం పొందుతారు.



**ప్రొఫెసర్ డాక్టర్ శ్రీగౌరి కోసూరి**
**సవీత స్కూల్ ఆఫ్ లా,**
**సవీత విశ్వవిద్యాలయం, చెన్నై.**

# వైసీపీకి రాజీనామా చేసిన మాజీ ఐఏఎస్ ఇంతియాజ్ అహ్మద్

**పెన్ పవర్ డెస్క్:**జగన్ నాయకత్వంలోని వైసీపీ నుంచి మరో నేత బయటికి వచ్చారు. మాజీ ఐఏఎస్ అధికారి, కర్నూలు వైసీపీ ఇన్చార్జి ఇంతియాజ్ అహ్మద్ పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసీపీకి రాజీనామా చేస్తున్నట్టు ఆయన ఇవాళ ప్రకటించారు. ఇకపై రాజకీయాలకు దూరంగా ఉంటానని స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సూచన మేరకే రాజీనామా చేశానని వెల్లడించారు. ఇక మీదట సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొంటానని ఇంతియాజ్ అహ్మద్ తెలిపారు. గత ఎన్నికల్లో ఇంతియాజ్ అహ్మద్ కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా వైసీపీ తరఫున పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఆయన ఓటమిపాలయ్యారు. 2019లో వైసీపీ గెలిచాక ఇంతియాజ్ అహ్మద్ కృష్ణా జిల్లా కలెక్టర్ గా పనిచేశారు. పదవీ విరమణ సమయం సమీపిస్తుండడంతో, ఆయన రాజకీయాలపై ఆసక్తి ప్రదర్శించారు. దాంతో, జగన్ ఆయనను పార్టీలోకి తీసుకోవడమే కాకుండా, కర్నూలు సిట్టింగ్ ఎమ్మెల్యేను సైతం కాదని టికెట్ కేటాయించారు. కానీ కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇంతియాజ్ అహ్మద్ ఓటమిపాలయ్యారు. ఈ స్థానంలో టీడీపీ నుంచి టీజీ భరత్ విజయం సాధించారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇంతియాజ్ అహ్మద్ పార్టీ కార్యకలాపాల్లో పెద్దగా కనిపించింది లేదు.

# ఆ ధర్నాలేవో జగన్ ఇంటి ముందు చేయండి

**పెన్ పవర్ డెస్క్:**జగన్ హయాంలో తొమ్మిది సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నా చేస్తున్న వ్యక్తి జగన్ అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రజల నెత్తిన విద్యుత్ చార్జీల బండ వేసిందంటూ వైసీపీ నేతలు ధర్నాలు చేస్తుండడం పట్ల నిమ్మల తీవ్రస్థాయిలో స్పందించారు. విద్యుత్ చార్జీలు పెంచింది జగనే కాబట్టి, ఆ ధర్నాలేవో జగన్ ఇంటి ముందు చేయాలని వైసీపీ నేతలకు సూచించారు. విద్యుత్ చార్జీల పేరుతో ప్రజలపై రూ.16 వేల కోట్ల భారం మోపారని విమర్శించారు. మరోవైపు డిస్కంలపై రూ.18 వేల కోట్ల బకాయిల భారం పడిందని, అది ఇప్పుడు ప్రజలపై ప్రభావం చూపుతోందని అన్నారు. కమీషన్లకు కక్కుర్తిపడి అధిక ధరకు విద్యుత్ కొనుగోలు చేశారని మంత్రి నిమ్మల ఆరోపించారు. 2014-19 కాలంలో ఏపీని మిగులు విద్యుత్ రాష్ట్రంగా మార్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు.

# ధర్నాలు ఎందుకు చేస్తున్నారని ప్రజలే జగన్ ను నిలదీస్తున్నారు

- మొదటి పేజీ తరువాయి

10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచిన జగన్ ధర్నాలు చేయడం ఏంటని ప్రశ్నించారు. ధర్నాలు ఎందుకు చేస్తున్నారని ప్రజలే జగన్ ను నిలదీస్తున్నారని వెల్లడించారు. ఆనాడు పరదాల మాటున నక్కి, ఇప్పుడొచ్చి ధర్నాలు చేస్తున్నారా? అని విమర్శించారు.

కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు చూసి జగన్ ఓర్వలేకపోతున్నారు: ప్రత్తిపాటి

టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు చూసి జగన్ ఓర్వలేకపోతున్నారని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు విమర్శించారు. అధికారం దక్కలేదన్న అక్కసుతో జగన్ కొత్త నాటకాలకు తెరలేపాడని వ్యాఖ్యానించారు.

రాష్ట్ర విద్యుత్ రంగానికి జగన్ రూ.1.29 లక్షల కోట్ల మేర నష్టం కలుగజేశాడని

ప్రత్తిపాటి ఆరోపించారు. ప్రజలపై విద్యుత్ చార్జీల భారం వేయడానికి ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపింది జగనే అని, జగన్ తన పాలనలో 10 సార్లు విద్యుత్ చార్జీలు పెంచారని వివరించారు. విద్యుత్ చార్జీల పెంపు కూడా జగన్ అవినీతిలో భాగమేనని అన్నారు.

# తిరుమలలో తెలంగాణ భక్తులు నిర్లక్ష్యానికి గురవుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ... తిరుమలలో తెలంగాణ భక్తుల పట్ల నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు.తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు ఇచ్చే సిఫార్సు లేఖలను టీటీడీ స్వీకరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ భక్తుల గురించి ఏపీ ప్రభుత్వంతో మంతనాలు జరుపుతున్నట్లు చెప్పారు. సీఎం చంద్రబాబుతో మాట్లాడగా సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ భక్తులకు టీటీడీ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అప్పుడు దురదృష్టం వల్ల తెలంగాణ శ్రీశైలాన్ని కోల్పోయిందన్నారు. తెలంగాణ నుంచి టీటీడీకి అధిక రాబడి వస్తున్నట్లు చెప్పారు. టీటీడీ తెలంగాణలో ధర్మప్రచారానికి నిధులు కేటాయించాలని కోరారు. తెలంగాణలో దేవాలయాలు, కళ్యాణ మండపాల నిర్మాణానికి టీటీడీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# చంద్రబాబును పవన్ ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారు?

- మొదటి పేజీ తరువాయి

ఎన్నికల హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు మర్చిపోయారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచుకుంటూ పోతుంటే డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. చంద్రబాబును పవన్ ఎందుకు ప్రశ్నించలేకపోతున్నారని అడిగారు. పెంచిన ఛార్జీలను తగ్గించే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు. విద్యుత్ ఛార్జీలను పెంచబోమని, వీలైతే తగ్గిస్తామని చెప్పిన చంద్రబాబు ఇప్పుడు ప్రజలపై పెను భారాన్ని మోపుతున్నారని

రోజా విమర్శించారు. విద్యుత్ ఛార్జీలను పెంచితే ఒప్పుకోబోమన్న పవన్... ఈరోజు ఎందుకు ఆపలేకపోతున్నారని ప్రశ్నించారు. చంద్రబాబును పవన్ ఎందుకు నిలదీయలేకపోతున్నారని అన్నారు.

# పేర్ని నాని భార్య జయసుధ ముందస్తు బెయిల్ పిటిషన్ పై తీర్పు రిజర్వు

- మొదటి పేజీ తరువాయి

వరదరాజులు వాదనలు వినిపిం చారు. ప్రభుత్వం తరపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేశ్వరరావు వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి తీర్పును రిజర్వ్ చేశారు. ఈ నెల 30న తీర్పును వెల్లడిస్తామని తెలిపారు.

పేర్ని నాని భార్య పేరు మీద మచిలీపట్నంలో ఉన్న గోడౌన్ లో నిల్వ ఉంచిన 3,708 బస్తాల రేషన్ బియ్యం మాయమయింది. దీంతో పౌరసరఫరాల శాఖ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో జయసుధతో పాటు గోడౌన్ మేనేజర్ మానస్ తేజపై కేసు నమోదయింది. ఈ నేపథ్యంలో ఆమె ముందస్తు బెయిల్ కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

# కుమార్తె వచ్చాకే మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

- మొదటి పేజీ తరువాయి

ఒకరు అమెరికా నుంచి రావాల్సి ఉండడంతో, ఆయన అంత్యక్రియలను రేపు నిర్వహించనున్నారు. ఆమె అమెరికాలో విమానం ఎక్కినట్టు తెలుస్తోంది. నేటి అర్ధరాత్రి తర్వాత భారత్ చేరుకుంటారని కాంగ్రెస్ నేత సందీప్ దీక్షిత్ వెల్లడించారు.

ఇక, ప్రజల సందర్శనార్థం మన్మోహన్ సింగ్ భౌతికకాయాన్ని ఢిల్లీలోని పార్టీ కార్యాలయానికి తరలించనున్నామని, అయితే దీనికి సంబంధించిన కార్యాచరణ మన్మోహన్ కుమార్తె వచ్చాక ఖరారు చేస్తామని ఆయన చెప్పారు.

# మన్మోహన్ కు కడసారి వీడ్కోలు పలికిన సోనియా

- మొదటి పేజీ తరువాయి

అస్వస్థతకు గురయ్యారు. అయితే, పార్టీలో కురువృద్ధుడిగా పేరుగాంచిన మన్మోహన్ సింగ్ తుదిశ్వాస విడిచిన నేపథ్యంలో, ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి నేడు మన్మోహన్ నివాసానికి వచ్చారు. మన్మోహన్ సింగ్ పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆమె వెంట తనయుడు రాహుల్ గాంధీ ఉన్నారు.

# తెలంగాణ నేతల లేఖలకు టీటీడీ అనుమతి

- మొదటి పేజీ తరువాయి

వెళ్లే భక్తులకు లేఖలు అందించినా అవి బుట్టదాఖలయ్యేవి. తమ లేఖలను కూడా అనుమతించాలని ఇటీవలే జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కోరారు.తెలంగాణలోని దేవాలయాలకు వస్తే తాము అక్కడి మంత్రులు, ఎమ్మెల్యేల లేఖలకు ప్రాధాన్యం ఇస్తున్నామని, అలాగే తిరుమలలోనూ వర్తింపజేయాలని కోరారు. హైదరాబాద్ లో ఆస్తులు ఉన్న ఏపీ మంత్రులు, నాయకులు ఈ విషయాన్ని పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందంటూ ఫైర్ అయ్యారు. తెలంగాణ ప్రభుత్వం కూడా ఏపీ సర్కారుకు విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు తాజాగా టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. వారానికి రెండు రోజుల పాటు తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో ప్రత్యేక దర్శనాలకు అనుమతించాలని నిర్ణయించింది.

# ఏపీలో రద్దీగా మారిన రిజిస్ట్రేషన్ కార్యాలయాలు

- మొదటి పేజీ తరువాయి

భావించి నప్పటికీ, విధివిధానాలపై కసర త్తులకు మరికొంత సమయం పట్టేట్టు ఉండడంతో ఆ నిర్ణయాన్ని ప్రభుత్వం వాయిదా వేసింది.

ఇక, కొత్త చార్జీల అమలు ఎప్పటి నుంచి అనేది కచ్చితంగా తెలియకపోయినప్పటికీ... రిజిస్ట్రేషన్ చార్జీల పెంపు ఖాయమైన నేపథ్యంలో, ఇవాళ రాష్ట్రంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు రద్దీతో కిటకిటలాడాయి. చార్జీలు పెంచేంత వరకు ఆగకుండా... ఆస్తుల రిజిస్ట్రేషన్లు, క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్ల కోసం ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తుండడంతో రిజిస్ట్రేషన్ కార్యాలయాల వద్ద కోలాహలం నెలకొంది. సాధారణ దినాలతో పోల్చితే రెట్టింపు సంఖ్యలో రిజిస్ట్రేషన్లు జరుగుతున్నాయి. కాగా, కొత్త రిజిస్ట్రేషన్ చార్జీలపై సోమవారం నాడు స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

# ఢిల్లీలో మన్మోహన్ సింగ్ భౌతికకాయానికి నివాళులు అర్పించిన ఏపీ సీఎం చంద్రబాబు

- మొదటి పేజీ తరువాయి

చంద్రబాబు మాట్లాడుతూ, దేశం గొప్ప ఆర్థిక సంస్కర్తను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. దేశానికి మన్మోహన్ అవిశ్రాంతంగా సేవలందించారని, ఆయన మరణం ఎంతో బాధాకరమని పేర్కొన్నారు. మన్మోహన్ తన సుదీర్ఘ ప్రస్థానంలో అనేక ఉన్నత పదవులు చేపట్టారని, ఆయా పదవులను సమర్థవంతంగా నిర్వర్తించారని కీర్తించారు. దూరదృష్టితో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చారని చంద్రబాబు కొనియాడారు. ఉపాధి హామీ, ఆధార్, ఆర్టీఐ, విద్యా హక్కు చట్టం తీసుకువచ్చారని వెల్లడించారు.

# నన్ను పట్టుకుని వదిన కన్నీళ్లు పెడుతోంది: జేసీ ప్రభాకర్ రెడ్డి



డబ్బుల కోసం పార్టీలో చేరారంటూ కొందరు మాట్లాడుతున్నారని... అసలు తమ గురించి ఏమనుకుంటున్నారని టీడీపీ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి మండిపడ్డారు. 1951లోనే తాము మద్రాసులో చదువుకున్నామని... ఖరీదైన కార్లలో తాము ఎప్పుడో తిరిగామని చెప్పారు. ఫ్లై యాష్ అనేది తన పుట్టగోసిలాంటిదని అన్నారు. ఫ్లై యాష్ గొడవ కేవలం తమ ప్రిస్టేజ్ ఇష్యూ మాత్రమేనని చెప్పారు. తమకు కూడా చీము, నెత్తురు ఉంటుందని అన్నారు. తమకు న్యాయం చేయమని ఎస్పీ నుంచి డీజీపీ స్థాయి అధికారుల వరకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని జేసీ ఆవేదన వ్యక్తం చేశారు. తాము ఎవరికీ తల వంచమని... చేతకాకపోతే కుటుంబం కోసం క్లీనర్ పని చేసైనా బతుకుతామని చెప్పారు.

పార్టీ అధ్యక్షుడి నుంచి మంత్రుల వరకు ఎవరికి లేఖలు రాసినా పట్టించుకోరని జేసీ అన్నారు. వైసీపీ హయాంలో తనను జైల్లో పెట్టి ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని చెప్పారు. వైసీపీలోకి రావాలని గతంలో ఒత్తిడి వచ్చినా వెళ్లలేదని... వైసీపీకి లొంగకపోవడం వల్లే బస్సులు సీజ్ చేశారని అన్నారు. వైసీపీ హయాంలో పొగరును వదిలేసి, ప్రిస్టేజ్ కు పోకుండా ఉంటే ఏ సమస్య ఉండేది కాదని చెప్పారు. ఏం జరిగినా తమ నాయకుడు చంద్రబాబును నమ్ముకుని ఆయన వెంట నడిచానని తెలిపారు.

జరుగుతున్న పరిణామాలతో తన భార్య, పిల్లలు పవన్ రెడ్డి, అస్మిత్ రెడ్డి నలిగిపోయారని జేసీ అన్నారు. వదిన తనను పట్టుకుని కన్నీళ్లు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తన అన్న దివాకర్ రెడ్డి మానసిక వేదన అనుభవిస్తూ అనారోగ్యానికి గురయ్యారని చెప్పారు.

కడప జిల్లా ఎర్రగుంట్ల మండలంలోని థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి అనంతపురం జిల్లా తాడిపత్రి ప్రాంతంలోని బుగ్గ వద్ద ఉన్న ఎల్ అండ్ టీ సిమెంట్ ఫ్యాక్టరీకి ఫ్లై యాష్ రవాణా విషయంలో... జేసి ప్రభాకర్ రెడ్డి బీజేపీ ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గాల మధ్య వివాదం నెలకొంది. తమ నియోజకవర్గంలో జరిగే పనులు తమ ఆధీనంలో ఉండాలని ఆదినారాయణరెడ్డి అంటున్నారు. కానీ, తాడిపత్రి నియోజకవర్గంలోని సిమెంట్ ఫ్యాక్టరీకి ఫ్లై యాష్ ను జేసీ వర్గీయులు తరలిస్తున్నారు. ఇరు వర్గాల మధ్య ఒప్పందం కుదరకపోవడంతో వివాదం ముదిరింది.

ఇరువురూ కూటమి నేతలే కావడంతో ప్రభుత్వంలో ఇది చర్చనీయాంశంగా మారింది. దీంతో, ఇద్దరూ వచ్చి తనను కలవాలని చంద్రబాబు చెప్పారు. చంద్రబాబును ఆదినారాయణరెడ్డి కలిసి వివరణ ఇచ్చారు. జేసీ ప్రభాకర్ రెడ్డి మాత్రం చంద్రబాబును కలవలేదు. ఇది టీడీపీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# అసంపూర్తి భవనాలు...తప్పని అవస్థలు!



**ఏలూరు డిసెంబర్ 27 పెన్ పవర్:** దెందులూరు నియోజకవర్గంలోని ఏలూరు రూరల్ మండలం,పెదపాడు మండలం, పెదవేగి మండలాల్లోని మాదేపల్లి, కలపర్రు, వీరమ్మకుంట, పాత ముప్పర్రు, వసంతవాడ, ఏపూరు, గోపన్నపాలెం,బాపిరాజు గూడెం గాలాయిగూడెం, భోగాపురం గ్రామాల్లోని సచివాలయ భవన నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. మాదేపల్లి, ఏపూరు, వీరమ్మ కుంట రైతు సేవా కేంద్రాల భవన నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. వైకాపా ప్రభుత్వ హయాంలో మంజూరైన భవనాలకు బిల్లుల చెల్లింపుల్లో జాప్యం జరిగింది. దీంతో గుత్తేదారులు పనులను మధ్యలో వదిలేసారు. సచివాలయాలు పరాయి పంచన నడుస్తున్నాయి. కూటమి ప్రభుత్వం దృష్టి సారించి చివరి స్థాయిలో నిలిచిపోయిన సచివాలయ భవన నిర్మాణాలను పూర్తిచేయాలని పలువురు కోరుతున్నారు. పిఆర్ఏఈ ని వివరణ కోరగా త్వరలో పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన మనందరి భాధ్యత





- బడి మానేసిన పిల్లలపై ప్రత్యేక దృష్టి వారికి అవసరమైన శిక్షణ
- జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**గంగవరం /పాడేరు,పెన్ పవర్, డిసెంబర్ 27:** బాల్య వివాహాల నిర్మూలనను మనందరం భాద్యతగా స్వీకరించాలని జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు.శుక్రవారం సాయంత్రం జిల్లా స్థాయి బాల్యవివాహాల కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యంగా పివిటిజి తెగలు, బడి మానేసిన పిల్లలలో బాల్య వివాహాలు జరుగుతున్నందున వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. గత రెండేళ్లలో 25 బాల్య వివాహాలు నిరోధించినప్పటికీ గత రెండేళ్లలో 357 మంది టీనేజ్ గర్భవతులు,మరో 174 మంది బాలింతలు ఉండడం పట్ల అసహనం వ్యక్త పరిచిన కలెక్టర్ గ్రామ స్థాయి సమావేశాలలో వారు బాల్య వివాహాలు చేసుకోవటానికి గల కారణాలు,వాటి వల్ల వారు పండుతున్న కష్ట నష్టాలు అధ్యయనం చేసి భవిష్యత్తులో బాల్య వివాహాలు జరగకుండా అధ్యయన ఫలితాలను వివరించి బాల్య వివాహాలు జరగా కుండ చూడాలని ఆదేశించారు.అదేవిధంగా సుప్రీం కోర్టు తో సహా రాష్ట్ర ప్రభుత్వం కూడా బాల్య వివాహాలను తీవ్రంగా పరిగణిస్తున్నందున దీనిని ఐసిడిఎస్ తో సహా జిల్లా అధికారులు సీరియస్ గా తీసుకోవాలని సూచించారు. ఇటీవల కాలంలో బాల్య వివాహాల పట్ల కఠినంగా వ్యవహరించే పరిస్థితులు ప్రభుత్వం తీసుకు వచ్చిందని, దాని ప్రకారం బాల్య వివాహాలు జరిగే గ్రామంలో ఆ గ్రామ కమిటీని భాధ్యులను చేస్తూ కమిటీ సభ్యులకు షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. బాల్య వివాహాల పట్ల అవగాహన కల్పించాలని అవసరమైతే పోలీసు వారిని సంప్రదించి చర్యలకు ఉపక్రమించాలని సూచించారు.

గ్రామ స్థాయి కమిటీ సమావేశాలలో బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను, కుటుంబాలను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని,వారికి బాల్య వివాహాల వల్ల జరిగే అనర్ధాలు, ఆరోగ్య సమస్యలు తెలియజేయాలని, గ్రామంలో జరిగే ప్రతి వివాహం నమోదు కావాలని ఆదేశించారు.గ్రామ స్థాయిలో బాల్య వివాహాలు జరపబోమని,వాటిని ప్రోత్సహించమని గ్రామ సమాక్యలు తీర్మానాలు చేయాలని సూచించారు. ముఖ్యంగా బడి మానేసిన పిల్లలపైనా, 8,9 తరగతులు చదువుతున్న విధ్యార్ధినిల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, బాల్య వివాహాల నియంత్రణపై విస్తృత ప్రచారం గావించాలని కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో 2,276 మంది డ్రాపవుట్లు ఉన్నట్లు గుర్తించడం జరిగిందని,వారిని తిరిగి పాటశాలలో చేర్పించడం లేదా నైపున్యాభివృద్ధి సంస్థ ద్వారా అవసరమైన శిక్షణలు అందజేయడం చేయాలని, అందుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.ఎక్కువ డ్రాపవుట్లు ఉన్న జికే వీధి మండలంలో శిక్షణ కార్యక్రమాన్ని పైలట్ గా తీసుకుని జనవరి మూడవ తేదీ నుండి ప్రారంభించాలని ఆదేశించారు.

ప్రతి సచివాలయం నుండి ప్రతి నేలా 15వ తేదీన బాల్య వివాహాల పై నివేదికలు అందించాలని ఆదేశించారు. అందుకు సంబందించిన డాటా అందించే భాద్యత మహిళా పోలీసులు స్వీకరించాలని ఆదేశించారు.అదేవిధంగా ప్రతి వసతిగృహ విధ్యార్ధిపై నిఘా పెట్టాలని,వారు సంఘ వ్యతిరేక కార్యకలాపాలు చేయకుండా చూడాలని,వారి మొబైల్ డాటా పరిశీలించాలని ఆదేశించారు.అందుకు అవసరమైన స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయాలన్నారు.

ఈ సమావేశంలో డిఆర్ఓ పద్మలత, డిఇఓ బ్రహ్మాజి రావు, డిఎంహెచ్ఓ డా. జమాల్ బాష, డిఎస్డిఓ డా. రోహిణి, పోలీస్ ఇన్స్పెక్టర్ దీనబంధు, ఐసిడిఎస్ ఎపిడిలు, ఎంపిడిఓలు తదితరులు, రంపచోడవరం, చింతూరు డివిజన్ల నుండి విర్చువల్ విధానంలో పాల్గొన్నారు.

# రెండేళ్లుగా అటకెక్కిన డయల్ యువర్ ఈవో.!



**అన్నవరం, పెన్ పవర్,డిసెంబర్ 27 :** అన్నవరం దేవస్థానానికి వచ్చే భక్తులు కొండపై ఎదుర్కొనే సమస్యలపై ప్రతీ నెలా చివరి వారంలో ఉన్నతాధికారులు నిర్వహించే డయల్ యువర్ ఈవో కార్యక్రమం ద్వారా తెలియపరిచేవారు. అటువంటి మహత్తర మైన కార్యక్రమాన్ని ఇక్కడి అధికారులు రెండేళ్లుగా అటకెక్కించారు. రాష్ట్రంలోని టీటీడీ ఆలయంతో పాటు ప్రధాన దేవాలయాలలో ఈ డయల్ యువర్ ఈవో కార్యక్రమం అట్టహాసంగా నిర్వహిస్తున్నారు. దేవస్థానానికి విచ్చేసే భక్తులు కొండపైన సౌకర్యాలు వసతులు వంటి వాటికి సంబంధించి సిబ్బంది కారణంగా ఏమైనా సమస్యలను ఎదుర్కొంటే వాటిని నేరుగా అధికారులకు ఫిర్యాదు చేయలేని భక్తులు ఈ కార్యక్రమం ద్వారా దేవస్థానం ఉన్నతాధికారులకు తెలియపరిచేవారు. అటువంటి ఈ కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ చాలా కాలం క్రితమే రూపొందించి ఆచరణలో పెట్టింది. దీనిని ఆయా దేవాలయాల ఈవోలు ప్రతీ నెలా చివరి వారంలో నిర్వహిస్తూ వస్తున్నారు. ఇందులో భాగంగానే అన్నవరం దేవస్థానంలో కూడా ఈ కార్యక్రమాన్ని ఇక్కడి అధికారులు అట్టహాసంగా నిర్వహించేవారు. రెండేళ్ల క్రితం స్పెషల్ గ్రేట్ డిప్యూటీ కలెక్టర్ హెూదాలో ఇక్కడ ఈవోగా పనిచేసిన ఎన్ వి వి ఎస్ ఎన్ మూర్తి కూడా డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. ప్రతీ నెలా చివరి వారంలో ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించే ఈ కార్యక్రమం ద్వారా భక్తుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఫోను ద్వారా స్వీకరించి వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టేవారు. ఆయన తరువాత ఈవో గా బాధ్యతలు చేపట్టిన చంద్రశేఖర్ ఆజాద్ ఈ కార్యక్రమాన్ని అటకెక్కించారు. తాను చెప్పిందే వేదం అన్నట్టుగా దేవస్థానం పరిపాలనను సాగించారు. నాటి నుంచి నేటి వరకు డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని అధికారులు కూడా నిర్వహించడం మానేశారు. భక్తులకు ఎంతగానో ఉపయోగపడే ఈ విషయాన్ని ప్రస్తుత ఈవో సుబ్బారావు దృష్టికి 'పెన్ పవర్' తీసుకువెళ్లగా భక్తుల సమస్యలు ఫిర్యాదులపై స్పందించి పరిష్కరించాల్సిన బాధ్యత తమపై ఉందని త్వరలోనే డయల్ యువర్ ఈవో కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తామని తెలిపారు.



## వైసీపీ పోరుబాట

# విజయవంతం

**మాజీమంత్రి కురసాల కన్నబాబు**

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 27** :రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న కరెంట్ చార్జీల బాదుడుపై జిల్లాలో వైయస్ ఆర్ సీపీ చేపట్టిన పోరుబాట కార్యక్రమానికి ప్రజలు హాజరయ్యి విజయవంతం చేశారని వైసిపి జిల్లా అధ్యక్షులు,మాజీమంత్రి కురసాల కన్నబాబు అన్నారు. కాకినాడ రూరల్ రమణయ్యపేట క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటని సంతాపం వ్యక్తం చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల వైసిపి నిరంతరం ఉద్యమించడానికి సిద్ధంగా ఉందన్నారు.గతంలో రైతు సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందించడం జరిగిందన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య విద్యుత్ చార్జీల పెంపుపై పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు విద్యుత్ శాఖ అధికారులకు వినతి పత్రం ఇచ్చేందుకు వైఎస్ఆర్ సీపీ చేపట్టిన పోరుబాటలో వేలాదిగా ప్రజలు స్వచ్ఛందంగా హాజరై విజయవంతం చేశారని వివరించారు.సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పథకాల అమలులో ప్రజలకు రోజు షాక్ ఇస్తుందని ఆరోపించారు.ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరిచి ప్రజా సమస్యలను పరిష్కరించాలని లేకుంటే ప్రజాగ్రహాన్ని చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.జనవరి 3న ఫీజు రియంబర్స్మెంట్ పై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమించబోతుందని ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కన్నబాబు పిలుపునిచ్చారు.

# పారదర్శకంగా ఆయా పోస్టుల ఎంపిక



సబ్ కలెక్టర్ కల్పశ్రీ



**గంగవరం రంపచోడవరం, పెన్ పవర్ ,డిసెంబర్ 27:** ఏజెన్సీలో కొత్తగా మంజూరైన 39 అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులు పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్. కల్పశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ చాంబర్లో రంపచోడవరం, అడ్డతీగల,వై. రామవరం,రాజవొమ్మంగి, గంగవరం, మారేడుమిల్లి మండలాల్లో కొత్తగా మంజూరైన 39 అంగన్వాడీ కేంద్రాలలో 39 ఆయాలను భర్తీ చేయుటకు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు ఐసిడిఎస్ సిడిపిఓతో, ఐసిడిఎస్ సూపర్వైజర్లతో సబ్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ కె ఆర్. కల్ప శ్రీ మాట్లాడుతూ రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, అడ్డతీగల, వై. రామవరం,రాజవొమ్మంగి మండలాల్లో 39 అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన గిరిజన అభ్యర్థులతో ఎంపిక చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు, అడ్డతీగల మండలంలోని వెంకటనగరం, చిక్కపుగడ్డ, మాకవరం, రేగడ వీధి, పినికిలపాడు, తీయ్యామామిడి, రోళ్లగడ్డ గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులకు అదేవిధంగా రంపచోడవరం మండలంలోని చెరువు పాలెం, పెదపాడు గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలో ఆయా పోస్టులకు, అదేవిధంగా గంగవరం మండలంలోని శరభవరం, చిన్న అడ్డపల్లి గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులకు, అదేవిధంగా మారేడుమిల్లి మండలంలోని మల్లవరం, నీలవరం, బందపాటి వీధి, మూసూరు, ఇ కొత్తవీధి, కొత్తవలస, ముంతమామిడి గ్రామాలలో అంగన్వాడి కేంద్రాలలో ఆయా పోస్టులకు, రాజవొమ్మంగి మండలంలోని బొడ్లగండి, లోతవారి వీధి గ్రామాలలో అంగన్వాడీ కేంద్రాలలోని ఆయా పోస్టులకు, అదేవిధంగా వై. రామవరం మండలంలోని పసరుగిన్నె, పుట్టగండి, భీమునిగడ్డ, సింహాద్రి పాలెం,రచ్చవలస, పాము గొంది, సింగవరం, మునగల పూడి, కోకితగొంది, బొడ్డపల్లి, కొత్తూరు, చింత కొయ్య, నాగలోవ, కొమరవరం, చలమటిపాకలు, గొరబంద, కొత్త పాటలు, పైడి పుట్ట, జాజి వలస గ్రామాలలో మొత్తం రంపచోడవరం, మారేడుమిల్లి, గంగవరం, అడ్డతీగల, వై రామవరం, రాజవొమ్మంగి 6 మండలాల్లో 39 అంగన్వాడి కేంద్రాలలో కొత్తగా మంజూరైన ఆయా పోస్టులకు సంబంధిత గ్రామాలకు సంబంధించిన నివాసులైన మహిళలు పదవ తరగతి పాసైనవారు ఈనెల 20వ తారీకు నుండి ఈనెల 31 వ తారీకు సాయంత్రం ఐదు గంటల లోపు సంబంధిత ఐసిడిఎస్ సిడిపిఓల కార్యాలయాలలో ఆసక్తి గల అభ్యర్థులు నేరుగా దరఖాస్తు సమర్పించుకోవచ్చు అని ఆమె తెలిపారు. అర్హత పొందిన అభ్యర్థులకు మౌలిక పరీక్ష తేదీ తదుపరి ప్రకటించిన తేదీన పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ 39 ఆయా పోస్టులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత గల అభ్యర్థులను ఎంపిక కమిటీ ద్వారా పారదర్శకముగా ఎంపిక చేయడం జరుగుతుందని సబ్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సిడిపిఓలు సంధ్యారాణి, లక్ష్మీ ప్రసన్న, దేవమణి, సూపర్వైజర్లు సుధా, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# కోరం లేక పిసా ఎన్నిక వాయిదా



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 27:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పీసా గ్రామ ఉపాధ్యక్షులు కార్యదర్శుల ఎన్నికల గ్రామసభ కోరం లేకపోవడంతో రెండోసారి గంగవరం పీసా గ్రామసభ వాయిదా పడింది. గంగవరం సర్పంచ్ కలుముల అక్కమ్మ అధ్యక్షతన ఎన్నికల అధికారి మండల వ్యవసాయ అధికారి కె విశ్వనాథ్ ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామ సభ నిర్వహించారు . ఎన్నికల నియమావళి ప్రకారం గ్రామస్తులు గ్రామసభ హాజరు కాకపోవడంతో ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి కె.విశ్వనాథ్ ప్రకటించారు. త్వరలో మరోసారి గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని ,గ్రామ సభకు గ్రామస్తులు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సచివాలయం సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కృష్ణ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మోసం చేసింది





● వైసీపీ జగ్గంపేట ఇంచార్జ్ తోట నరసింహం

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 27:** ఎన్నికల ముందు కూటమి అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి ప్రభుత్వం ఏర్పడ్డాక వాటిని నెరవేర్చకుండా ప్రజలకు తీరని నష్టం చేకూరుస్తుందని వైసీపీ జగ్గంపేట ఇంచార్జ్, మాజీ ఎంపీ తోట నరసింహం విమర్శించారు. కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలపై వైసిపి పోరుబాట కార్యక్రమాన్ని శుక్రవారం జగ్గంపేటలో వైసిపి ఇన్చార్జి తోట నరసింహం, యువ నాయకుడు తోటరాంజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత భారతదేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి పట్ల సంతాపం తెలియజేశారు. అనంతరం జగ్గంపేట శివారు కోనేటి దగ్గర నుంచి విద్యుత్ శాఖ కార్యాలయం వరకు నిరసన తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించారు. విద్యుత్ శాఖ కార్యాలయం వద్ద ఆందోళన డి ఇ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ తమ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గానికి ఇస్తున్న 200 యూనిట్లను ఉచితం కొనసాగించాలని, విద్యుత్ చార్జి బిల్లులపై ఎటువంటి అదనపు చార్జీలు పెంచమని చెప్పిన కూటమి ప్రభుత్వం నేడు పేద ప్రజలపై పూర్తి భారం మోపుతోందన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా, టౌన్ అధ్యక్షులు కాపవరపు ప్రసాద్ , సాంస్కృత విభాగం అధ్యక్షులు పెద్దాడ రాజబాబు, సీనియర్ నాయకులు తుల రాము, గండేపల్లి ఎంపీపీ చలగల దొరబాబు, గండేపల్లి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిపట్ల రామకృష్ణ చౌదరి, రామకుర్తి మూర్తి, సీనియర్ నాయకులు పరిమి వెంకటేశ్వరరావు, ఒబినీ వీరబాబు, బిత్ర గిరిబాబు, సుంకర శ్రీవల్లివీరబాబు, పాటి రాంబాబు, లీగల్ సెల్ కన్వీనర్ గుల్ల ఏడుకొండలు, దాసరి చినబాబు, కండెల్ల పెద్దిరాజు, మైనర్ బాబు, పెనగంటి రాజేష్, తోట బాబ్జి, తోట అయ్యన్న, తోట తంబి, తోటవెంకట రమణ, తోట బాబులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సీపీ పోరుబాట కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

బాబు సంపద సృష్టించటం అంటే కరెంట్ చార్జీలు పెంచటమా... చిర్ల






**కొత్తపేట,పెన్ పవర్, డిసెంబర్27:**రావులపాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం దగ్గర నుండి మొదలైన వైఎస్ఆర్సీపీ పోరుబాట కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి పాల్గొన్నారు. ముందుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ,చిర్ల సోమ సుందర్ రెడ్డి ,కళా వెంకట రావు విగ్రహాలకు పూలమాలలు వేసి, అక్కడనుండి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలతో పాటు బైక్ మీద ర్యాలీగా బయలుదేరి వెళ్లి కొత్తపేట సెంటర్ వద్దకు చేరుకున్నారు.అనంతరం అక్కడినుండి నాయకులు,కార్యకర్తలతో పాటు నడుచుకుంటూ కొత్తపేట ఎలక్ట్రికల్ ఏ డి ఈ ఆఫీస్ వద్దకు చేరుకుని ఏడిఈ చిట్టి రాజు కి కరెంట్ బిల్లు తగ్గించడం కోసం రిప్రెజెంటేషన్ అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 6 నెలల ముందు చంద్రబాబు నాయుడు కరెంట్ బిల్లులు పెంచం అని చెప్పి ఇప్పుడు యూజర్ చార్జెస్ అని చెప్పి బిల్లును పెంచటం ఏమిటి అని ప్రశ్నించారు. దొంగ హామీలు చంద్రబాబు మాకొద్దు బాబు అని ప్లకార్డ్ ను పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు .

## ఫీజులపై ఉన్న శ్రద్ధ పిల్లల భద్రతకు లేదు.. బస్సుల్లో పరిమితికి మించి విద్యార్థులు

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:27**

స్కూల్ బస్సు అంటే మామూలు విషయం కాదు చిన్నారుల ప్రాణాలు ఇందులో దాగి ఉంటాయి,

అసలు ఆ బస్సులు ఎంత ఫిట్ గా

ఉంటే ఆ స్కూల్ బస్సులు అంటే పక్కా కొలమానాలతో ఉండాలి, అంతేకాకుండా పరిమితికి మించి విద్యార్థులను ఎక్కించి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు, స్కూల్ బస్సు విషయంలో ఎన్ని రూల్స్ అండ్ రెగ్యులేషన్ ఉన్నాయి, కానీ అవేమి పాటిస్తున్నట్లు కనిపించడం లేదు.

ఫీజులు దండుకునే స్కూల్ యాజమాన్యులు విద్యార్థులకు ప్రాణ సంకటం ఇంకెంతకాలం రోజంతా కాయ కష్టం చేసి తల్లితండ్రులు తమ పిల్లలను చదివిస్తున్నారు, వివరాల్లోకి వెళితే సీతానగరం మండలంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలకు ఎక్కువగా వేలాది గ్రామీణ ప్రాంతాల విద్యార్థులే పిల్లలను స్కూల్ పని మీద వారు వెళ్తే బస్సులో స్థాయికి మించి ఎక్కువగా విద్యార్థులను తరలించి గమ్యస్థానాలకు చేరుకుంటున్నారో లేదో అనితెలియని పరిస్థితి నెలకొంది. మండలంలో ప్రవేట్ స్కూల్ బస్సుల్లో పరిమితికి మించి ఎక్కువ మందిని ఎక్కించి కూర్చోవడానికి కూడా వీలు లేకుండా పోయింది బస్సులో 70 మందికి పైగా ఉంటారు

ఫిట్నెస్ లేని బస్సులతో డ్రైవింగ్ లైసెన్స్ లేని డ్రైవర్లను పెట్టి ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించకుండా

వచ్చినప్పుడు చూద్దాంలే అన్నట్లుగా ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలు

ఉంటున్నారు, ఒకవేళ ఆటోలో ప్రయాణిస్తే ఆటోల పైన కూడా ప్రత్యేక నిబంధనలు ఉన్నాయి. స్కూల్ బస్సుల్లో కూడా అలాంటి నిబంధనలే పెట్టాలని ప్రమాదాలు జరగకుండా రవాణా శాఖ అధికారులు ఫిట్నెస్ లేనిడ్రైవర్లపైరవాణా శాఖ అధికారులు విద్య శాఖ అధికారులు ప్రైవేటు పాఠశాల యాజమాన్యాలపైచర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు,

## ఘనంగా అయ్యప్ప మండల పూజోత్సవం..





**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 27.** అనపర్తి గ్రామంలో వేంచేసిన అయ్యప్ప స్వామికి అత్యంత ఘనంగా గురువారం రాత్రి కేరళ తాంత్రిక విధానం లో "మండల సమారాధన పూజలు" నిర్వహించబడ్డాయి. ఉదయం ఐదు గంటలకు మహా గణపతి హెూమం , అష్ట ద్రవ్య అభిషేకం అదేవిధంగా "పంచగవ్య శుద్ధి ", "కలబాభిషేకం", పార్థివలింగాలకే మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం గణపతి హెూమం మరియు సుదర్శన హెూమం జరుపబడ్డాయి . "మధ్యాహ్నం 12 గంటలకు మండల పూజ సమారాధన మరియు అత్యంత ఘనంగా అన్న సమారాధన" జరిగింది. సాయంత్రం సంధ్య దీపారాధన, హారతి, అత్తాల పూజ , "మహా పడిపూజ", పుష్పాభిషేకం, "హరిహరాసనం" నిర్వహించారు. పై కార్యక్రమాలు" శబరిమలై దేవస్థానం పూర్వపు మేల్ శాంతి బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ శర్మ నంబూదిరి" చే నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్టీలు సభ్యుల సత్యనారాయణ రెడ్డి, త్రినాథ్ రెడ్డి, కృష్ణారెడ్డి గురుస్వామి మరియు గురు స్వామి శిష్య బృందం పాల్గొన్నారు.

## వెంకన్న ఆలయంలో దాతల ఆశయాలకు తూట్లు పొడుస్తున్నారు



ఆలయ మాజీ చైర్ పర్సన్ దూడల విరీతా దేవి ఆవేదన



**అమలాపురం రూరల్, పెన్ పవర్, డిసెంబర్, 27:**అమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం మంచి ఆధ్యాత్మిక క్షేత్రంగా తీర్చిదిద్దాలన్న ఆకాంక్షతో అప్పుడు దాతల ఆశయానికి సిబ్బంది తుట్లు పొడుస్తూ వసతుల కల్పన, నిర్వహణలో విఫలం ఈవో నుండి క్రిందిస్థాయి సిబ్బంది వరకూ స్వామివారి ఆలయాన్ని పట్టించుకోవడం లేదు సిబ్బంది నిర్లక్ష్యం, అరకొర పనులపై వెంకన్న ఆలయ మాజీ చైర్ పర్సన్ దూడల విరీతా దేవి ఫణి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె శుక్రవారం ఒక వీడియో విడుదల చేసారు. ఆమె చైర్ పర్సన్ గా ఉండగా ఫిబ్రవరిలో ఒక దాత ఆలయానికి ఖరీదైన జనరేటర్ బహూకరించారని నా వెంటనే ఎలక్షన్ కోడ్ రావడం తో జనరేటర్ ను ప్రారంభించడం జరగలేదని, ఎన్నికల అనంతరం జరిగిన పరిణామాలలో ప్రభుత్వం మారడం తో ఇప్పుడు జనరేటర్ ను నిరుపయోగంగా ఉంచారని ఆమె ఆరోపించారు. అది ఎండకు, వానకు తడుస్తూ నిరుపయోగంగా వుందని అన్నారు. దానికి కనీసం షెల్టర్ కూడా నిర్మించ లేదని అన్నారు. అలాగే అన్నదానం షెడ్ ను కూడా అలాగే వదిలేశారని, దానికి సరైన డ్రైనేజీ సిస్టం లేదని, భక్తులు కూర్చుని అన్నం తినేలా టేబుల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. జనరేటర్ కు సరైన స్థలం చూసి అక్కడ షెడ్ ఏర్పాటు చేసి దానిని రెండు రోజులలో ఉపయోగంలోకి తీసుకురాకపోతే గుడి ముందే నిరసన తెలియజేస్తానని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 27**: ఇటీవల హాస్పటల్స్ నందు వైద్యం చేయించుకుని ఆర్థిక సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్న 11 మందికి రూ.8,99,529కి చెక్కులు మంజూరయ్యాయి. వీటిని శుక్రవారం జగ్గంపేట టిడిపి కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ బాధిత కుటుంబాలకు అందజేశారు. గోకవరం మండలం ఇటికాయలపల్లి గ్రామానికి చెందిన కె.వెంకటేశ్వరరావు, రూ.1,07362, అదే గ్రామానికి చెందిన కె.సుబ్బలక్ష్మి రూ.52,521, అదే గ్రామానికి చెందిన పి.లక్ష్మికి రూ.63734, గుమ్మల దొడ్డి గ్రామానికి చెందిన కె.నాగేశ్వరరావుకు రూ.106,690, జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన కె.తిరుపతమ్మకు రూ.1,08600, అదే గ్రామానికి చెందిన బి.కుమారికి రూ.45,601, జగ్గంపేటకు చెందిన యువివిజిఆర్ కృష్ణకు రూ.32,101, కిర్లంపూడి మండలం రాజుపాలెం గ్రామానికి చెందిన జి.ఎస్.ఆర్ వర్మ కు రూ.78,734, గోనేడ గ్రామానికి చెందిన హెచ్ వీరమణి రూ.87616, సింహాద్రిపురం గ్రామానికి చెందిన వి.సూర్య కుమారికు రూ.1,08,600, అదే గ్రామానికి చెందిన కే కొండమ్మకు రూ.1,07,970 చెక్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, జీను మణిబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు, జగ్గంపేట ఏలేరు డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ నీలం శ్రీను, బుర్రి సత్తిబాబు, ఇటికాయలపల్లి సర్పంచ్ రామకృష్ణ, పాలచర్ల సత్యనారాయణ, కాకిలేటి రాయుడు, గోడే దొరబాబు, కోన శివ నాయుడు, ఆశీర్వాద్ రియల్ ఎస్టేట్ కేఎస్ రాజు, వెలిశెట్టి బుజ్జి, కాకిలేటి బుజ్జి, నలామాటి ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం లో పెంచిన విద్యుత్తు చార్జీలకు నిరసనగా వైసీపీ పోరుబాట

పాల్గొన్న మాజీ మంత్రి విశ్వరూప్, ఎంపీ అనూరాధ




**అమలాపురం రూరల్, పెన్ పవర్, డిసెంబర్, 27:**కూటమి ప్రభుత్వం పెంచిన విద్యుత్ చార్జీలకు నిరసనగా అమలాపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పినిపే విశ్వరూప్ ఆధ్వర్యంలో శుక్రవారం వైస్సార్సీపీ నేతల పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. వైసీపీ నేతలు అమలాపురం పట్టణం హై స్కూల్ సెంటర్ నుంచి ర్యాలీగా బయలుదేరి ఈదరపల్లి విద్యుత్ సబ్స్టేషన్ వద్ద నిరసన తెలిపిన అనంతరం డిఈఈ కి వినతిపత్రం అందజేసారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీ చింతా అను రాధ,ఏమ్మెల్సీ లు కుడుపూడి సూర్యనారాయణ రావు, బొమ్మి ఇజ్రాయిల్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి చెల్లుబోయినా శ్రీనివాసరావు, నాయకులు సంసాని బుల్లి నానీ, రెడ్డి సత్య నారాయణ, పందిరి శ్రీహరి, గెద్దం సంపద రావు మట్టపర్తి నాగేంద్ర, కుడిపూడి భరత భూషణ్, ఒంటేద్దు వెంకన్న నాయుడు, నాగరపు వెంకటేశ్వరరావు,నక్క సంపత్,తోరం గౌతం,కుడుపూడి బాబు, దాసరి అరుణ డేవిడ్, కొనుగు గౌతమి, సాధనాల వెంకట్రావు, దంగేటి రాంబాబు, మామిడిపల్లి పని, దంగేటి రుద్ర, కేతా భాను తేజ, గుత్తుల చిరంజీవి, సాకూర్రు కొండ, కర్రీ రాఘవులు, గుమ్మల్ల సురేష్ ఉంద్రు వెంకటేష్, దొంగ చిన్న, యండమూరి శ్రీను, చిత్రపు రామకృష్ణ, కముజు రమణ, దొంగ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## గొండోలు గ్రామంలో కనీస అవసరాలు తీర్చాలని గ్రామసభలో తాసిల్దార్ కు వినతి.



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్27:** అడ్డతీగల మండలం గొండోలు గ్రామంలో కనీస అవసరాలు లేకుండా పోయాయని, గ్రామస్తులు అడ్డతీగల తాసిల్దార్ కే.సూర్యరావుకు శుక్రవారం గ్రామసభలో వినతిపత్రం సమర్పించారు, గత కొన్ని సంవత్సరాలుగా ఇదే గ్రామంలో నివాసం ఉంటున్నామని, కానీ రోడ్డు, త్రాగునీరు, సౌకర్యాలు అరకొరలుగా ఉన్నాయని అలాగే మంచినీటి ట్యాంకు అవసరం కూడా ప్రజలకు ఉందని, అలాగే అంగన్వాడి భవనము కూడా ఇప్పటివరకు లేదు, అద్దె భవనంలో నడుస్తుందని ప్రభుత్వం అంగన్వాడీ కి సొంత భవనాన్ని నిర్మించాలని, సరియైన స్కూలు భవనం కూడా లేకుండా పోయిందని, గ్రామ సచివాలయం నుండి గ్రామంలోకి సిసి రోడ్ నిర్మించాలని, గోండోలు గ్రామస్తులు తమ గ్రామానికి కావలసిన కనీస అవసరాలతో, కూడిన వినతి పత్రాన్ని గ్రామసభలో అడ్డతీగల తాసిల్దార్ కు అందజేశారు, తక్షణమే స్పందించి తమ గ్రామ అవసరాలను తీర్చాలని తాసిల్దార్ ను కోరారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం అడ్డతీగల మహిళ అధ్యక్షురాలు ఎర్రం శెట్టి. రత్నకుమారి. సర్పంచ్ నాగులపల్లి. రాఘవ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెద్ద ప్రైవేటు డాక్టరు మనకి ఎమ్మెల్యే కావడం వలననే ప్రభుత్వ హాస్పిటల్స్ కి ఈ దుస్థితి..ఎమ్మెల్యే నల్లమిల్లి..





**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 27.** గత ఐదేళ్ల కాలంలో ఓ పెద్ద ప్రైవేట్ డాక్టర్ ఎమ్మెల్యే కావడంతో నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులన్నీ దీనమైన, హీనమైన దుస్థితికి చేరుకున్నయని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గొల్లల మామిడాడ ఆర్హెచ్సి లో ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి పాత్రికేయులతో మాట్లాడుతూ గొల్లల మామిడాడలోని గ్రామీణ ఆరోగ్య కేంద్రం రంగరాయ మెడికల్ కళాశాలకు అనుబంధ సంస్థ. 1966 లో ఈ ఆరోగ్యకేంద్రాన్ని నెలకొల్పారు కాంగ్రెస్ హయాంలో ఈ ఆర్ హెచ్ సి బిల్డింగ్స్ శిధిలావస్థకు చేరిన పరిస్థితులలో నాడు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా రంగరాయ మెడికల్ కాలేజ్ కి 7 పిజి సీట్లను రద్దుచేయడం జరిగింది. 2009–14 కాలంలో ఉన్న ఎమ్మెల్యేకి రంగరాయ మెడికల్ ప్రిన్సిపాల్, మెడికల్ సిబ్బంది విన్నవించినప్పటికీ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నుండి స్పందన రాలేదన్నారు. 2014 లో నేను ఎమ్మెల్యే అయ్యాక ఈ హాస్పిటల్ గురించి నా దృష్టికి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబుకి వివరించడం రూ 5 కోట్ల నిధులు అవసరమైన నేపథ్యంలో విభజిత రాష్ట్రంలో ఒకేసారి అంత మొత్తం ఇవ్వలేని పరిస్థితులలో దశలవారీగా అభివృద్ధి చేయడానికి ఆయన హామీ ఇవ్వడం జరిగింది. అనుకోని పరిస్థితులలో నాబార్డు నుండి ఆరోగ్య సంస్థలను అభివృద్ధి చేయాలని సహకారం అందడంతో రూ 5 కోట్ల నిధులు మంజూరు కావడం నిర్మాణాలు పూర్తిచేయడం జరిగిందన్నారు. నిర్మాణం పూర్తయ్యే లోపే వైద్య ఆరోగ్యశాఖ రంగరాయ వైద్య కళాశాల ప్రిన్సిపల్ మరియు ఇతర అధికారులతో సమావేశమై గ్రామీణ ప్రాంతాలకు వైద్య సదుపాయం అందాలంటే ఈ హాస్పిటల్ ని మెరుగుపరచాలని నిర్ణయించి మెడికల్ కాలేజ్ నుండి పలు రకాల స్పెషలిస్ట్ వైద్యులు వారానికి రెండు మూడు రోజులు ఇక్కడ అందుబాటులో ఉండేలా ఏర్పాటు చేసామన్నారు. ఇక్కడి వైద్యసేవల గురించి గ్రామాలలో పార్టీ నాయకులు ప్రచారం చేయడంతో నాడు ప్రతిరోజు 150 ఓపి ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు.
వైయస్సార్ సిపి ప్రభుత్వం వచ్చాక ఈ హాస్పిటల్ ని నిర్వీర్యం చేసారు. ఒక పెద్ద ప్రైవేటు డాక్టరు ఎమ్మెల్యే కావడం వారికి ప్రభుత్వ హాస్పిటల్ పట్ల శ్రద్ద లేని పరిస్థితులలో ఈ హాస్పిటల్ పట్ల శీతకన్ను వేయడంతో నేడు చూస్తే ఇక్కడ ఓపి 24కు పడిపోయింది. ప్రస్తుతం ఇక్కడ 12 మంది హౌస్ సర్జన్లు ఒక పిజి స్టూడెంటు, డాక్టరు ఉన్నారు. అయితే పేషెంట్లు లేకపోతే వారికి సేవలు చేసే అవకాశం ఉండదు కనుక ఈ పరిస్థితిలో మార్పు తేవాలి. వైద్య సదుపాయాలు ప్రజలకు ఎక్కువగా అందించాలనే ఉద్దేశ్యంతో అధికారులతో సమావేశమై కొన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో గొల్లల మామిడాడ గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల పెంపుపై అనపర్తిలో నిరసన..




**అనపర్తి,పెన్ పవర్, డిసెంబర్ 27.**
కూటమి ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు పెంచడంపై అనపర్తి వైఎస్ఆర్సిపి శ్రేణుల నిరసన గళమెత్తారు. రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శుక్రవారం
అనపర్తి వైకాపా కార్యాలయం నుండి అనపర్తి మెయిన్ రోడ్ దేవీచౌక్ సెంటర్ మీదుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు ఒక్క రూపాయి కూడా పెంచమని కూటమి నేతలు హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత పెద్ద ఎత్తున విద్యుత్ ఛార్జీలు పెంచారని మండిపడ్డారు.
అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే 15 వేల కోట్లకు పైగా భారాన్ని మోపడాన్ని మాజీ ఎమ్మెల్యే దుయ్యబట్టారు.
వైకాపా కార్యాలయం నుండి దుప్పలపూడి సబ్ స్టేషన్కు చేరుకుని పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణం తగ్గించాలని విద్యుత్ ఏ.ఇ వారికి వినతిపత్రం సమర్పించారు.
ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుల కొల్లాటి ఇజ్రాయిల్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి అద్దంకి ముక్తేశ్వరరావు, రంగంపేట అనపర్తి, పెదపూడి, జడ్పిటిసిలు పేపకాయల రాంబాబు, సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి, పేపకాయల వెంకటరమణ, అనపర్తి, ఎంపీపీ అధ్యక్షులు అంసూరి సూర్యనారాయణ, అనపర్తి గ్రామ పార్టికన్వీనర్ నల్లమిల్లి మురళీ మోహన బాలకృష్ణారెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి పివి, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ లు అడబాల వెంకటేశ్వరరావు పలువురు నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పది మందిపై కేసుల నమోదు

**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 27:** జగ్గంపేట సర్కిల్ పరిధిలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించడం జరుగుతుంది. దీనిలో గురువారం రాత్రి నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ లో 10 మందిపై కేసులు నమోదు చేసినట్లు జగ్గంపేట సి ఐ వై ఆర్ కే శ్రీనివాస్ తెలిపారు. వీరిని శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టగా ఒక్కొక్కరికి రూ. 10వేల చొప్పున జరిమానా విధించారన్నారు. అలాగే రోడ్డు ప్రమాదాలలో మరణాల సంఖ్య తగ్గించేందుకు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని సీఐ పేర్కొన్నారు.

## ఎట్టకేలకు ఒకటైన ప్రేమ జంట

పెద్దలను ఎదిరించి కులాంత వివాహం చేసుకున్న యువకుడు





**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 27:**ఎట్టకేలకు ఒక్కటైన ప్రేమికులు ప్రేమించిన యువకుడు తాళి కట్టాడని తన అత్తవారింటికి వెళ్తే వారు అడ్డుకున్నారని నా భర్తను నాకు కాకుండా దూరంగా పెట్టారని ,నా భర్తను నాకు అప్పగించాలని అత్తమామల ఇంటిముందు భీష్మించుకుని కూర్చుని నిరాహార దీక్ష చేసిన యువతి.నాకు న్యాయంచేయాలన్ని పత్రిక మీడియా ముందు వచ్చి తన ఆవేదన వ్యక్తపరుస్తూ పది రోజులు న్యాయపోరాటం చేసి ఎట్టకేలకు యువతి పంతం నెరవేరింది. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొమరాజు లంక గ్రామానికి చెందిన యమన ఝాన్సీ,గండ్రోతు హరికృష్ణ గత కొన్ని రోజుల నుండి ప్రేమలో ఉన్నారు.అమ్మాయికి
- పెళ్లి సంబంధాలు చూస్తున్నారని గండ్రోతు హరికృష్ణ ఝాన్సీ మెడలో తాళి కట్టి తన ఇంటికి తీసుకెళ్తే తల్లిదండ్రులు అయిన
గండ్రతు సత్తిపండు వెంకట లక్ష్మి వీరి పెళ్లిళ్లు వ్యతిరేకించి అమ్మాయి మెడలో తాళిని తెంపి ఇంటి నుండి బయటికి నేటేసింది.అమ్మాయిని తన ఇంటి దగ్గర విడిచి పెట్టేసి అబ్బాయి అజ్ఞాతంలోకి వెళ్ళిపోయాడు. ఎట్టకేలకు గ్రామ పెద్దలు పోలీసు వారు కలగజేసుకుని వారికి న్యాయం చేసే దిశగా ప్రయత్నాలు చేసినప్పటికీ వారి పెద్దలు ఒప్పుకోకపోవడంతో హరికృష్ణ తను చేసిన తప్పు తెలుసుకుని ప్రేమ అనే బంధాన్ని అర్థంతెలుసుకుని పవిత్ర బంధాన్నికి కట్టుబడి అమ్మాయి వద్దకు చేరాడు. అనంతరం వీరిద్దరూ పశ్చిమగోదావరి జిల్లా ద్వారకాతిరుమలలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వేద పండితుల మధ్య అధికారికంగా తన భార్యను తాళి కట్టి వివాహం చేసుకుని ప్రేమకు ఎన్ని అడ్డంకులు వచ్చిన ఎవ్వరు వేరు చేయలేరని నిరూపించాడు . పెద్దలను ఎదిరించి పెళ్లి చేసుకున్నందుకు మా వాళ్ళనుండి
మాకు రక్షణ కల్పించాలని రావులపాలెం సీఐ కార్యాలయంలో గురువారం రాత్రి రూరల్ సీఐ సిహెచ్ విద్యాసాగర్ ఆశ్రయించారు. పోలీస్ వారు నూతన దంపతులకు ధైర్యం చెప్పి ఆశీర్వదించారు.

## రిఅప్పుల బాధ తాళలేక యువకుడి మృతి

**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్:27:**సీతానగరం మండలంలో పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మిర్తిపాడు గ్రామానికి చెందిన తానారి భాస్కరరావు వయసు 28 సంవత్సరాల యువకుడు అప్పులు బాధ తాళలేక అప్పుల విషయం గురించి తల్లితండ్రులు ఆరా తీసి మందలించడంతో ఈనెల 1వ తేదీన ఇంటిలోనే ఫ్యాన్ ఉరివేసుకున్నాడు, విషయం తెలిసిన చుట్టుపక్క వాసులు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న యువకుడు ఈరోజు మృతి చెందాడు, ఈ సంఘటనపై ఎస్సై డి. రామ్ కూమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు,

## నేడే ఉచిత మెగా వైద్య శిబిరం






**తాళ్ళపూడి, పెన్ పవర్, డిసెంబర్ 27:**
మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో డిసెంబర్ 28వ తేదీన స్థానిక శ్రీ సొలస సత్యనారాయణ దమయంతి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనదని సంస్థ అధ్యక్షులు అంకెం సురేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రిను సంస్థ చైర్మన్ సింహాద్రి జనార్ధనరావు, డైరెక్టర్ గోకవరపు బాబులు చేతుల మీదుగా మానవత టీమ్ సభ్యులు పాల్గొని ఆవిష్కరించారు. రాజానగరం జిఎస్ఎల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో 30 మంది ప్రముఖ వైద్యులచే ఉచితముగా టెస్టులు నిర్వహించి, అవసరమైన వారికి ఉచితముగా మందుల పంపిణీ చేపడుతున్నామని అన్నారు. ఈ అవకాశాన్ని తాళ్ళపూడి పరిసర ప్రాంతాల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. సింహాద్రి జనార్ధనరావు, గోకవరపు బాబులు మాట్లాడుతూ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, స్త్రీలకు గర్భాశయ, రొమ్ము పరీక్ష, స్త్రీ, పురుషులకు ఉదర పరీక్షలు, ఊపిరితిత్తుల ఎక్స్ రే, గుండె పరీక్షలు, చర్మ వ్యాధులు, కిడ్నీ వ్యాధులు, మూత్రకోశ వ్యాధులు, చెవి, ముక్కు, గొంతు, కంటి, నరాలు, ఎముకలు, కీళ్లు, దంత పరీక్షలను ఉచితముగా నిర్వహిస్తున్నారని, ఇంతటి పెద్ద వైద్య శిబిరం నిర్వహించడం ఇదే మొదటిసారి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సనపల రాజశేఖర్, అప్పన వీర హనుమంతరావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, మాదవరపు రామచంద్రం, తుంపూడి నాగ భూషణ గుప్తా, గంధం మునేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నీ పాలనలో 9సార్లు విద్యుత్ చార్జీలు పెంచితే ఏమయిందయ్యా నీ నిరసన ఎమ్మెల్యే నల్లమిల్లి..



**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 27.** గత ఐదేళ్ల నీ పరిపాలనలో 9సార్లు విద్యుత్ చార్జీలను పెంచితే ఈ నిరసన గళాన్ని ఎక్కడ పెట్టుకున్నావయ్యా మహానుభావా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ని ఎద్దేవా చేశారు. శుక్రవారం విద్యుత్ చార్జీలు పెరిగిపోతున్నాయంటూ గగ్గోలు పెడుతూ నిరసన గళాన్ని వినిపించేందుకు నిరసనలు చేస్తున్న వైసిపి పార్టీ శ్రేణులనుదేశించి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి పై విధంగా స్పందించారు. శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో వైసీపీ చేపట్టిన నిరసన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు.
విద్యుత్ చార్జీలు పెంపు మీద రాష్ట్ర వ్యాప్తంగా ధర్నా చేయమని జగన్మోహన్ రెడ్డి పిలుపునివ్వడం అంటే తాను పిచ్చి తుగ్లక్ కి ఏమాత్రం తీసిపోను అని నిరూపించుకోవడం లాంటిదేనన్నారు. తాను పెంచిన విద్యుత్ ఛార్జిల మీద తన నాయకుల చేతనే ధర్నా చేయించుకోవడం అనేది ఒక విచిత్రమైన పరిస్థితి ఈ రాష్ట్రంలో దాపురించిందన్నారు.
బహుశా స్థానిక నాయకులకు కూడా రాష్ట్రంలో ఏం జరుగుతుంది అనేది అవగాహన లేదు. చార్జీలు ఏ విధంగా పెంచబడ్డాయి, ట్రూ అప్ చార్జెస్ అంటే ఏంటి? ఈ ఆర్ సి ఏ విధంగా డైరెక్షన్స్ 2021 నుండి 2024 వరకు ఇచ్చింది అనేది వారికి అవగాహన లేదు. ఈ ఆర్ సి ఇచ్చిన ఆదేశాలు ఇప్పుడు అమలు అవుతున్నాయి. ఈ పాపం వైసిపిదే. జగన్మోహన్ రెడ్డి దే అన్న విషయం వారు గమనించకపోవడం విచారకరమన్నారు.
ఇవేమి తెలియని తింగర గంగిరెడ్డి దున్న పోతు ఈనింది అంటే దూడ ని కట్టండి అన్నట్లు గా కార్యకర్తలనేసుకుని ముందుకు వెళుతున్న తీరు నవ్వొస్తుందన్నారు. ఈ ఆర్ సి ఆదేశాలు 20021–2024 కి ఏ విధంగా ఉన్నాయి అనేది ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉంది. 20021–22 కి ఎపి ఈ ఆర్ సి ట్రూ అప్ చార్జీలు అప్రూవ్ చేసింది 3082 కోట్లు. 2022–23 కి 6073 కోట్లు. 2023–24 కి 11000 కోట్లు. మొత్తం దాదాపు ఇరవై వేల కోట్లు ట్రూ అప్ చార్జెస్ అదనపు భారం ప్రజల పై వేశారన్నారు.
జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాలు మేరకు నాడు ఏపీ ఈ ఆర్ సి ఆదేశాలు ఇచ్చింది.
ఆనాడు ఈ ఆర్ సి ఈ ఆదేశాలు 2024 డిసెంబర్ నుండి అమలు కావాలి అని చెప్పింది. ఇది ఎవరి పాపం అనేది ధర్నా చేస్తున్న నాయకులే సమాధానం చెప్పాలి. 2014 లో లోటు విద్యుత్ తో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడితే 2019 నాటికి మిగులు విద్యుత్ స్టేట్ గా ఏపీ ని చంద్రబాబు తీర్చిదిద్దారు.
దాన్ని 10,000 లోటు కి జగన్ తీసుకువెళ్లారన్నారు.
యూనిట్ రూ 5 కి జెన్ కో కి విద్యుత్ లభిస్తుంటే కమీషన్ల కోసం 8 రూ కి పొరుగు రాష్ట్రాల నుండి జగన్ ప్రభుత్వం విద్యుత్ కొనుగోలు చేసిందన్నారు.
ఇన్ని తప్పులు చేసి ప్రజలపై భారం వేసిన జగన్ మోహనరెడ్డిదా ఈపాపం? లేక కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వందా చెప్పాలి అంటూ రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు.
విలేకరుల సమావేశంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కారం కోసమే రెవిన్యూ సదస్సు







**కె గంగవరం పెన్ పవర్:** గ్రామంలో రైతుల సమస్యలు పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని కె గంగవరం తాహాశిల్దార్ బి.మృత్యుంజయరావు పేర్కొన్నారు.కే గంగవరం మండలం కోట గ్రామంలో శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కోట రెవెన్యూ పొలాలను ఈ నామ్ భూములుగా, జాయింట్ ఫీల్ గా హెచ్చు తగులుగా చేసి రైతులను అవస్థలు పెట్టినారు.ఆన్లైన్,వన్ బి రావడం లేదు మంగలి,కమ్మరి,కుమ్మరి,బోగం నౌకరి,వంట బ్రాహ్మణుడు, అధ్యాపకులు పురాణ పఠణం చేసినందుకు సుమారు 70 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ జీవనం చేసుకుంటున్న రైతులను ఆదుకోవాలని తహసిల్దార్ బి మృత్యుంజయరావుకు రైతుల తరఫున లాయర్ కాకుమాళ్ళ వెంకటకృష్ణ (చిట్టిబాబు) గంటసేపు రెవిన్యూ సభలో వాదనలు వినిపించి సభలో లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. తహసిల్దార్ మృత్యుంజయరావు మాట్లాడుతూ కోట రెవిన్యూ భూములు 22ఏ,22సి, ఎండోమెంట్ భూముల సమస్యలపై జిల్లా కలెక్టర్ తో వీడియో కాన్ఫరెన్స్ కాల్ మాట్లాడాను త్వరలోనే పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్ ఐ వెంకట్రావు, వీఆర్వో బాలాజీ,సర్వేర్లు,ఎండోమెంట్ ఈవోలు ఉండవెల్లి వీర్రాజు చౌదరి, జె భీమశంకరం మల్లిడి వెంకట్రావు,ములకల రామచంద్రరావు,గాలి జగదీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కొండమొదలు పీసా గ్రామ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక....





**దేవీపట్నం,పెన్ పవర్,డిసెంబర్27:** పీసా గ్రామ కమిటీ ఏకగ్రీవం అయిందని కొండమొదలు గ్రామ పంచాయితీ సర్పంచ్ వేట్ల విజయ తెలిపారు. పీసా గ్రామ సభ ఎన్నికలు ఆర్ అండ్ ఆర్ కాలనీ పెద్ద భీంపల్లి 2, కొండమొదలు కమ్యూనిటీ హాల్ లో జరిగినట్లు తెలిపారు. దేవీపట్నం ఎలక్షన్ అధికారి ప్రశాంతి, కొండమొదలు గ్రామ పంచాయితీ సెక్రటరీ సతీష్ కుమార్, వీఆర్వో విఘ్నేష్, హెడ్ కానిస్టేబుల్ మడకం గంగ రాజు అధ్వర్యంలో జరిగాయని చెప్పారు. నూతన పీసా గ్రామ సభ ఉపాధ్యక్షులుగా కుండ్ల సురేష్ రెడ్డి, కార్యదర్శిగా బడిగుంట రాజారెడ్డి ప్రజలందరి ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారన్నారు. ఈ పీసా గ్రామ సభ ఎన్నికలకు కొండ మొదలు, తెలిపేరు, మెట్ట గూడెం, తాడివాడ, తాళ్ళూరు గ్రామాలలో 276 ఓటర్లలో 130 మంది ఓటర్లు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్, ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర, ఆదివాసీ జేఏసీ మండల కార్యదర్శి, డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్ యలగాడ నాగేశ్వరరావు, బిజెపి కార్యదర్శి నడిపూడి భాను శంకర్ రెడ్డి, కుళ్ల శ్రీనువాసు రెడ్డి, నడిపూడి నాగేంద్ర రెడ్డి, నడిపూడి గాంధీ రెడ్డి, మిర్తివాడ పోసిరెడ్డి, చదల పార్వతి, అందాల పోశమ్మ, నడిపూడి భాస్కరమ్మ, నెరం స్వామి, కొనుతుల పాపాయమ్మ సచివాలయం సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నరన్నారు.

## శ్రీరామవరంలో ఉపాధి హామీ గ్రామ సభ






**ఏలూరు డిసెంబర్ 27 పెన్ పవర్:** దెందులూరు మండలం శ్రీరామవరం సచివాలయంలో ఉపాధి హామీ గ్రామసభ గురువారం నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో గ్రామంలో చేపట్టిన రు.1 కోటి పనులపై ఉపాధి హామీ సిబ్బంది నిర్వహించారు. ఈ సందర్భంగా వాడు మాట్లాడుతూ గ్రామంలో చేపట్టిన పనుల మట్టి కనిపించడం లేదని, ఉపాధి హామీ పనులకు సంబంధించి, చెరువు పూడిక డికతీత, కాలనీలలో చేసిన పనులకు సంబంధించి వచ్చిన మట్టి, ఖనిజాలు తదితరాలను ప్రభుత్వ ఆస్తిగా భావించి కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామవరం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్ రాందాసు, వార్డు మెంబర్ వెంకట త్రినాథ్, ఈసీ దుర్గాప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ నాగదుర్గ,ఎస్ ఆర్ పి సూర్యచంద్ర గ్రామ రైతులు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి.



**కొత్తపేట ఆర్డీవో పి శ్రీకర్.**

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27:** రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కొత్తపేట ఆర్డీవో పి. శ్రీకర్ కోరారు. శుక్రవారం పెనికేరులో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొని రైతుల నుంచి వినతులు స్వీకరించారు. రైతులకు ఏ సమస్య వచ్చినా రెవిన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తారని ఆయన వ్యాఖ్యానించారు. గ్రామంలో పంట కాలువలో గృహ వ్యర్థాలు మురుగునీరు కలవకుండా తగిన చర్యలు తీసుకోవాలని కాలువ శివారు భూములకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై మురుగు నీటిపారుదల ఏఈ సుబ్రహ్మణ్యం తో మాట్లాడుతూ వెంటనే సమస్యను పరిష్కరించమని అన్నారు. ఎస్సీ ఏరియాలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని తాసిల్దార్ కే జే ప్రకాష్ బాబు అధికారులను ఆదేశించారు. గ్రామంలో శుక్రవారం జరిగిన సదస్సుకు సంబంధించి రీ సర్వేకు సంబంధించి 8 పిటిషన్లు రైతుల నుంచి అందాయని వాటిని వెంటనే పరిష్కరించాలని ఆర్డీవో ఆదేశించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ కె.జె.ప్రకాష్ బాబు,డిప్యూటీ తాసిల్దార్ సుబ్బరాజు, సర్వేయర్లు రెవిన్యూ సిబ్బంది, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అత్యంత వైభవంగా ,లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం రథోత్సవం ఆర్డీవో కే మాధవి



**అమలాపురం , పెన్ పవర్, స్టాఫ్ రిపోర్టర్,డిసెంబర్ 27:** స్థానిక డివిజన్ పరిధిలోని సఖినేటిపల్లి మండలం అంతర్వేదిలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారి దేవ స్థానం నందు కళ్యాణో త్సవ%శీ%, రథోత్సవాలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు స్థానిక రెవిన్యూ డివిజ నల్ అధికారిని కె మాధవి శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రానున్న 2025 ఫిబ్రవరి 4 వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు నిర్వహించడానికి ఏర్పాటు చేస్తున్నట్లు ఆమె తెలిపారు. 2025 ఫిబ్రవరి 7వ తేదీ రాత్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి కళ్యాణోత్సవం నిర్వహిస్తారని, ఫిబ్రవరి 8వ తేదీ రథోత్సవం ఫిబ్రవరి 12 వ తేదీ శ్రీ స్వామివారి సముద్ర స్నానం ఫిబ్రవరి 13 వ తేదీ శ్రీ స్వామివారి తెప్పో త్సవం కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. శ్రీ స్వామివారి కళ్యాణో త్సవం రథోత్సవం ఏర్పాట్లపై 2025 జనవరి రెండో తేదీన అంతర్వేది దేవస్థానం నందు జిల్లాస్థా యి అధికారులతోసమీక్షా సమావేశం నిర్వహించను న్నట్లు ఆమె ఆ ప్రకటనలో తెలిపారు

## బీటీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27:** మండలంలోని గుమ్మిలేరు బస్టాండ్ సెంటర్ నుండి మోదుకూరు ఓఎన్జిసి రిగ్గు వరకు బీటీ రోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. గతంలో భారీ ఓఎన్జిసి వాహనాల వలన పాడైపోయిన రోడ్డులో అటుగా ప్రయాణించే ప్రయాణికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు ఓఎన్జిసి అధికారులకు తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఓఎన్జిసి అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించగా సర్పంచ్ వాటిని పరిశీలించి ఓఎన్జిసి అధికారులకు అభినందనలు తెలియజేశారు.

## పెద్దాపురం మండల పరిషత్ బడ్జెట్ ఆమోదం




**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 27 :** మండలానికి 2025-26 సంవత్సరానికి రూ.62,300 మిగులు బడ్జెట్‌ను సర్వసభ్యసమావేశం ఆమోదించింది. ఎంపీపీ పెంకే సత్యవతి అధ్యక్షతన మండల పరిషత్ బడ్జెట్ సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో తొలుత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం రూ. 83.0575 కోట్లు ఆదాయంగా, రూ. 83.0513 కోట్లు వ్యయంగా, మిగులు బడ్జెట్ రూ.62,300గా ఎంపీడీవో డి. శ్రీలలిత వివరించారు. అనంతరం ఎంపీపీ బడ్జెట్‌పై ప్రసంగించగా, సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఏవో ఎం. సత్యనారాయణమూర్తి, ఈవోపీఆర్డీ బి.వి.వి.రమణ, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఓను కలిసిన వినియోగదారుల సంఘము ప్రతినిధులు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, డిసెంబర్,27:** కోనసీమ జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి ఏ.ఉదయ భాస్కర్ ను ముమ్మిడివరం - ఎయిమ్స్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ఆయన కార్యాలయంలో డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ వినియోగదారులు సంఘము అధ్యక్షులు అరిగెల వెంకట రామారావు, ప్రధాన కార్యదర్శి జి ఎన్ రావు (పండు భవాని ), కోశాధికారిజి. రవికుమార్ మర్యాద పూర్వకం గా కలిశారు. డి ఎస్ ఓ -ఉదయ భాస్కర్ కు శాలువా కప్పి సత్కరించారు. వినియోగదారుల సంఘం తరుపున చేసిన కార్యక్రమాలు, తాము ప్రచురిస్తున్న కన్స్యూమర్స్ వాయిస్ (మినీసమాచార పత్రిక ),చేసిన కార్యక్రమాల వివరాలు, సంఘం తరపున కలిసిన అధికారుల, తాము అధికారులను కలిసి ఇచ్చిన వినతిపత్రాలు వివరాలు వున్నపేపర్ క్లిప్పింగ్స్, వున్నఫైల్ అందచేసి, జిల్లా, మండల స్థాయి కమిటీల్లో తమ సంఘానికి అవకాశం కల్పించాలి అని కోరారు.. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో జరిగిన. కార్యక్రమ వివరాలు ఫైల్ పరిశీలించి, చేసిన కార్యక్రమాలు తెలుసుకుని సంఘ ప్రతినిధులను అభినందించారు. తమ శాఖ ద్వారా చేసే కార్యక్రమాలు తెలియజెస్తాము అని, మీరు ఫాల్గొవాలి అని, కలిసి కార్యక్రమాలు నిర్వహిద్దాము అన్నారు. జిల్లా, మండలస్థాయి కమిటీల్లో అవకాశం కల్పిస్తామ న్నారు.

## పాత ముప్పర్రు లో మురుగు వ్యవస్థ... అస్తవ్యస్తం



**ఏలూరు డిసెంబర్ 27 పెన్ పవర్:** దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం పాత ముప్పర్రు గ్రామపంచాయతీలో మురుగు కాలువల వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. పారిశుధ్య నిర్వహణ లేక, పలు వీధులలో డ్రైనేజీల నిర్మాణం లేకపోవడంతో పంచాయతీ పరిధిలో పలు వార్డులలో వీధులు కంపు కొడుతున్నాయి. రోజుల తరబడి డ్రైనేజీలలో మురుగు పేరుకుపోయి దుర్వాసన వెలువడి దోమల విజృంభిస్తున్నాయని వ్యక్తం చేస్తున్నారు. ఎత్తు పళ్ళల్లోని డ్రైనేజీల నుండి మురుగు రోడ్లపైకి ప్రవహించడంతో పాదచారులు, విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదు. చెత్త సేకరించే రిక్షాలు మరమ్మతులకు నోచుకోక మూలకు చేరి తుప్పుపట్టాయి. గ్రామంలోని సహకరించిన చెత్తను ప్రధాన రహదారికి ఇరువైపులా పోయడంతో చెత్త గాలికి ఎగిరి వాహనదారులపై పడుతోందని వాహనదారులు ఆరోపిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి పర్యవేక్షణ లోపం కారణంగా అపరిశుభ్ర వాతావరణం నెలకొందని, అధికారులు చర్యలు తీసుకుని గ్రామంలో పరిశుభ్ర వాతావరణం ఏర్పడేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులుకోరుతున్నారు.

## దేశం ఒక ఆర్థిక మేధావిని కోల్పోయింది..

అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి...



**అనపర్తి,పెన్ పవర్,డిసెంబర్ 27.** ఆర్థిక వేత్త దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం ఒక ఆర్థిక మేధావిని దేశం కోల్పోయిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ దేశం ఆర్థిక పతనావస్తాం ఉన్న సమయంలో ఆర్థిక శాఖ మంత్రిగా బాధ్యతలను తీసుకున్న మన్మోహన్ సింగ్ 1991లో ఆర్థిక సంస్కరణల చేపట్టడంతో ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని ప్రధాన మంత్రిగా తన నాయకత్వంలో అలుపెరగకుండా దేశానికి సేవల%శీ%ది%శీ%చారన్నారు. ఆయన మరణించడం దేశానికి తీరని లోటన్నారు. ఆయన నివాసంలో మన్మోహన్ సింగ్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు,అనపర్తి మండల ఎన్డీఏ నాయకులు, రామవరం గ్రామ ఎన్డీఏ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కు ఘన నివాళి.



**అడ్డతీగల, పెన్ పవర్, డిసెంబర్27:** మండల కేంద్రమైన అడ్డతీగల గాంధీ బొమ్మ సెంటర్లో, శుక్రవారం కాంగ్రెస్ పార్టీ డెలిగేట్, దంగేటి. సత్తిబాబు, మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మన్మోహన్ సింగ్ భారతదేశానికి ఆర్థిక మంత్రిగా బాధ్యతలు చేపట్టి దేశాన్ని ఆర్థికంగా ముందుకు తీసుకెళ్లారని, తరువాత కాలంలో భారత ప్రధానిగా బాధ్యతలు స్వీకరించి, ఆయన భారత వానికి ఎనలేని సేవలు అందించారని, ఆయన మరణం దేశానికి తీరని లోటు అని అలాగే కాంగ్రెస్ పార్టీకి మన్మోహన్ సింగ్ మరణం తీరనిలోటని, సత్తిబాబు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అభిమానులు పాల్గొని మన్మోహన్ సింగ్ కు పుష్పగుచ్ఛాలతో నివాళులర్పించారు.

# జాతీయస్థాయి సివిల్ సర్వీసెస్ క్రీడలకు ధర్మాజీ ఎంపిక.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27:**గత నెల నవంబర్ 7న విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో ఆల్ ఇండియా సివిల్ సర్వీసెస్ క్రీడలకు ఎంపిక కోసం జరిగిన కబడ్డీ పోటీలలో మండలంలోని పినపళ్ల, సంధిపూడి గ్రామ సచివాలయాల్లో ఇంజనీరింగ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కొంకిపూడి ధర్మాజీ ఆల్ రౌండర్ గా ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర జట్టుకు ఎంపికయ్యారు. అలాగే ప్రశంస పత్రాలను సాప్ కోచ్ జగదీష్ చేతుల మీదుగా అందుకుని అభినందనలు పొందారు.ఈ సందర్భంగా ధర్మాజీ మీడియాతో మాట్లాడుతూ జాతీయ స్థాయిలో న్యూ ఢిల్లీ త్యాగరాజ స్టేడియంలో వచ్చే ఏడాది జనవరి 3 నుంచి 8 వరకు జరగబోయే సివిల్ సర్వీసెస్ క్రీడలలో కబడ్డీ విభాగానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరుపున కెప్టెన్ గా ఎంపికైనట్లు శుక్రవారం తెలిపారు.ఈ మేరకు సాప్ ఆదేశాలు జారీ చేసినట్లు ధర్మాజీ వివరించారు. దీంతో ధర్మాజీని ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జడ్పిటిసి తోరాటి సీతా మహాలక్ష్మి, ఎంపీడీవో ఏ.రాజు, మండల పంచాయతీరాజ్ ఇంజనీర్ డి.వీరభద్రరావు,సర్పంచులు సంగీత సుభాష్,తోట భవానీ వెంకటేశ్వర్లు,కార్యదర్శి ఎస్.వీర్రాజు, సహచర ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

## జొన్నాడలో విద్యుత్ విజిలెన్స్ తనిఖీలు.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27:**విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆలమూరు మండలంలోని జొన్నాడ గ్రామంలో శుక్రవారం సాధారణ తనిఖీలు నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యుత్ శాఖ విజిలెన్స్ ఏడి మురళి,ఏఈ భరత్ కుమార్ నేతృత్వంలో దాడులు చేపట్టమన్నారు. గ్రామంలో ఇంటింటికీ తనిఖీలు చేపడుతూ మీటర్లు ఉన్నాయా? పెండింగ్ బిల్లులు,ఎక్కడైనా విద్యుత్తుచౌర్యం చేస్తున్నారా? అనే విషయాల పై అధికారులు తనిఖీలు చేసామన్నారు. ఈ తనిఖీలలో ఒకరిపై కేసు నమోదు చేసామన్నారు.ఆ కేసు పై స్థానిక విలేకరులు వివరణ కోరగా తనిఖీలలో విద్యుత్ చౌర్యానికి పాల్పడిన వ్యక్తులపై కేసు నమోదు చేశారో లేక అపరాధ రుసుము విధించారో సమాచారం తెలియపరచకుండా అక్కడ నుండి అధికారులు వెళ్లిపోవడం విశేషం. ఈ విషయంపై స్థానిక ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

## ఫైరింగ్‌లో మెలకువలు నేర్చుకోవాలి



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 27 :** ఫైరింగ్‌లో మెలకువలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ సిబ్బందికి సూచించారు. వార్షిక ఫైరింగ్ సాధనలో భాగంగా పెద్దాపురం పోలీసు ఫైరింగ్ రేంజ్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అత్యాధునిక ఏకె - 47, ఇన్సాస్, ఎల్ఎంజి, ఎస్ఎం-5, గ్లాక్ పిస్టల్, రివాల్వర్, తదితర ఆయుధాలతో సాధన చేసి వాటి పనితీరు, సామర్థ్యాన్ని పరీక్షించారు. సిబ్బంది ఎప్పటికప్పుడు పనితీరును మెరుగుపర్చుకుంటూ, ఫైరింగ్‌లో అనుమానాలను నివృత్తి చేసుకోవాలన్నారు. ఆయుధాలను క్షుణ్ణంగా పరిశీలించి శుభ్రం చేసుకోవాలన్నారు. ఫైరింగ్‌లో స్వయంగా పాల్గొన్న ఎస్పీ సాధన చేసి టార్గెట్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ.ఆర్. శ్రీనివాస్, ట్రైనీ ఎస్పీ సుష్మిత, పెద్దాపురం డీఎస్పీ డి. శ్రీహరిరాజు, రిజర్వు ఇనస్పెక్టర్లు, ఎస్ఐలు, తదితరులు పాల్గొన్నారు.

## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 27 :** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మిడివరం,రెవెన్యూ సదస్సు లో 123 అర్జీలు స్వీకరణ

**ముమ్మిడివరం, పెన్ పవర్, డిసెంబర్ 27:**ముమ్మిడివరం తహాశీల్దార్ యం.వి.ఎస్ సుబ్బలక్ష్మి వారి అధ్యక్షతన మండల రెవెన్యూ కార్యలయం లో 27.12.2024 శుక్రవారం రెవెన్యూ సదస్సు నిర్వహించదమైనది.ఈ సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి పాల్గొని భూ కొలతల్లో తేడాలు,సర్వే నెంబర్లలో మార్పులు , వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య,భూ విస్తీర్ణంలో తేడాలు మొదలైన సమస్యలపై ఈసదస్సులో దరఖాస్తు చేసుకోవలసిందిగా తెలియజేసి యున్నారు.వివిద సమస్యలకు సంబంధించి రైతుల నుండి123 అర్జీలను స్వీకరించదమైనది.ఈ సమావేశములో ముమ్మిడివరం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు చెల్లి అశోక్, తాడి నరసింహారావు ,యాళ్ళ ఉదయ్ ,మండల ప్రత్యేక అధికారి ఎస్.మురళికృష్ణ, డిప్యూటీ తహాశీల్దార్ బి గోపాలకృష్ణ, మండల సర్వేయర్ ప్రసాద్,దేవాదాయ శాఖ అధికారులు,, వి.ఆర్.ఓలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## సోమవారం సర్వ సభ్య సమావేశం జరుగును






**– ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు**

**వి.ఆర్.పురం**

**పెన్.పవర్.డిసెంబర్.27:**మండలంలోని రేఖపల్లి మండల ప్రజా పరిషత్,కార్యాలయం సమావేశపు హాల్లో మండల ఎం.పి.డి.ఓ.శశి భూషణ్,రావు,ఎం.పి.పి.కారం లక్ష్మి,జడ్పిటిసి వాళ్ల రంగారెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు,మండల ప్రభుత్వ అధికారులు శుక్రవారం మాజీ భారత ప్రధాన మంత్రి మన్మోహన్,సింగ్,హఠాత్తుగా మృతి చెందడంతో ఆయన ఆత్మకు శాంతి కలగాలని,అందరూ సంతాపం పాటించారు. ఈ సందర్భంగా మండల జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి మాట్లాడుతూ తనదైన ప్రతిభ జ్ఞానంతో భారతదేశానికి ప్రధానిగా అపూర్వ సేవలందించిన మహా నీయుడు అని కొనియాడారు.27వ.తారీకున జరగ వలిసిన సర్వసభ్య సమావేశాన్ని మండల ఎం.పి.డి.ఓ శశిభూషణ్,రావు సోమవారం జరుగును.అని తెలిపారు.

మండల సంబందిత అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని,కోరారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపినందుకు జైలు శిక్ష

**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27:**మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో మండలంలోని ఓ వ్యక్తికి న్యాయస్థానం 6 నెలల 15 రోజుల జైలుశిక్ష విధించిన ఘటన శుక్రవారం జరిగింది. మండలంలోని చెముడులంక గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మద్యం సేవించి ద్విచక్ర వాహనం నడుపుతుండగా పోలీసులు పట్టుకున్నారు. నిందితుడికి బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించగా, మద్యం సేవించినట్లు తేలడంతో కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. కేసును విచారించిన స్థానిక జూనియర్ సివిల్ కోర్ట్ మేజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ నిందితుడికి 6 నెలల 15రోజుల జైలుశిక్ష విధిస్తూ తీర్పునిచ్చినట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

# ఈవీఎంలుకు పటిష్ట భద్రత



**జిల్లా కలెక్టర్ షణ్మోహన్.**

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 27 :**

ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులు, జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు పటిష్ట చర్యలు చేపట్టాలని రెవెన్యూ ఎన్నికల, అగ్ని మాపక శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎంల గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లాలోని గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో గోదామును పరిశీలించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెల్లడించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట రావు, జిల్లా అగ్నిమాపక అధికారి పీవీఎస్.రాజేశ్‌బీ కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం.జగన్నాథం రాజకీయ పార్టీల ప్రతినిధులు జి.సాయిబాబా(తెదేపా), ఎస్.అప్పారావు(బీఎస్పీ), బి.జయప్రకాష్ (కాంగ్రెస్) ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాల పిల్లలకు పుస్తకాలు అందజేత



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 27**: జగ్గంపేటకి చెందిన యువకుడు గుణ్ణం తేజ 27వ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం జగ్గంపేటలో ఉన్న భవిత వికలాంగుల ప్రత్యేక అవసరాల పాఠశాలలో ఉన్న విద్యార్థులకు పుస్తకాలు, పలకలు పంపిణీ చేశారు. అదే విధంగా జగ్గంపేట కి చెందిన అన్నం పర బ్రహ్మ స్వరూపం బృందం ఆధ్వర్యంలో తేజ పాఠశాలలో కేక్ కట్ చేసి విద్యార్థులకు తినిపించారు. ఈ కార్యక్రమంలో పత్తిగుళ్ళ దుర్గా ప్రసాద్, వాకాడ కిషోర్, కర్రి మణింద్ర, ముకుంద సమీ, పేకేటి నారాయణ, రేకమండి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్తి సోపానం తిరుప్పావై



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 27 :** గోదాదేవిగా జన్మించిన ఆండాళ్ భగవంతుడినే భర్తగా భావించి, ఆయన్ను చేరుకోవడానికి సంకల్పించిన వ్రతమే తిరుప్పావై అని సనాతధర్మ గీతా ప్రచారకులు, భగవద్గీత ప్రచార సేవా సమితి అధ్యక్షులు మల్లిఖార్జునస్వామి అన్నారు. ధనుర్మాసం సందర్భంగా మండల పరిధిలోని చినబ్రహ్మదేవం గ్రామంలో గల వెంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీకృష్ణ ఆరాధన, గోదాదేవి పాసురాలపై శుక్రవారం నిర్వహించిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులను ఉద్దేశించి మల్లిఖార్జునస్వామి ప్రసంగిస్తూ " తిరు"అంటే శ్రీ అని, "పావై" అంటే పాటలు లేదా వ్రతం అని అర్థమని అన్నారు. తిరుప్పావైలో 30 పాశురాలు ఉంటాయని, పాశురం అంటే ఛందోబద్ధంగా ఉన్న పాటలని అన్నారు. గోదాదేవి రచించిన 30 పాశురాలు మంచి అలవాట్లతో జీవించమని, తోటివారికి సాయపడమని, భగవంతుని తప్పనిసరిగా ఆరాధించమని సూచిస్తాయని తెలిపారు. ధనుర్మాసంలో తిరుప్పావై వ్రతం ఆచరించడం వీలు లేకపోతే, కనీసం ఆలయాల్లో జరిగే తిరుప్పావై ఉత్సవంలో పాల్గొనడం కూడా శుభప్రదమని శాస్త్రవచనమని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ద్విభాష్యం రామానుజాచార్యులు, భగవద్గీత ప్రచార సేవా సమితి కార్యదర్శి సత్యకుమార్, బత్రెడ్డి వెంకన్నబాబు, డి. సతీష్, గొర్రెల చిన్నారావు, అంబిక, శ్రీదేవి, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## 30వ తేదీన నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి




**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.27:**భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై రాజ్యసభలో అవమాన కరమైన వాక్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా కోరుతూ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు 30వ.తారీకున జరుగుతున్నాయని, మండలంలోని జరిగే నిరసన కార్యక్రమంలో ప్రజానికం పాల్గొని జయప్రదం చేయాలని,సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సున్నం రాజులు కోరారు.ఈ సందర్భంగా స్థానిక రేఖపల్లి సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం పంకు సత్తిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి,గొప్ప మేధావి డాక్టర్, బి.ఆర్.అంబేద్కర్ ను ఎగతాళి చేస్తూ అంబేద్కర్ జపం చేయడం ఫ్యాషన్ గా మారిందని,ఆ జపం ఏదో దేవుని తలుసుకుంటే స్వర్గమన్నా వచ్చేదంటూ అత్యంత అభ్యంత కరమైన వాక్యలను కేంద్ర మంత్రి అమిత్ షా చేయడం దురదృష్టకరమని అన్నారు.అమిత్ షా వాక్యలపై దేశవ్యాప్తంగా ఆగ్రహ వేషాలు పెల్లుబికినా,నిరసనలు వెలువెత్తిన అమిత్ షాను ప్రధాని మోడీ వెనక వేసుకొని రావడం దారుణం అన్నారు.సోమవారం దేశవ్యాప్తంగా అమిత్ షా రాజీనామాను కోరుతూ నిరసన కార్యక్రమాలు జరుగుతున్న నేపథ్యంలో అన్ని వర్గాల సామాజిక ప్రజాతంత్ర వాదులందరూ కార్యక్రమానికి మద్దతునిచ్చి పాల్గొనాలని, పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్,ఎం.పీ.పీ.కారం లక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు సోయం చినబాబు,మండల కమిటీ నాయకులు పొడియం శ్రీరామ్ మూర్తి,పంకుసత్తిబాబు, గుండుపూడి లక్ష్మణరావు,వడ్లాది రమేష్,కమ్మచిచ్చు సత్యనారాయణ,సీరపు తాతబాబు,తుర్రం బాబూరావు,తొడం రాజు,కారం సత్తిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోపు సర్వేలను పూర్తి చేయాలి.





**కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన**

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 27 :** ఎస్సీ కులగణన సర్వే నివేదిక సంబంధించిన తుది జాబితాను వచ్చే నెల పదో తేదీ నాటికి సిద్ధం చేయాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఆదేశించారు. శుక్రవారం కాకినాడ స్మార్ట్ సిటీ కార్యాలయంలో పలు అంశాలపై జరిగిన సమీక్ష, శిక్షణ కార్యక్రమాల్లో కమిషనర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కమిషనర్ భావన మాట్లాడుతూ.. ఎస్సీ కులగణన సర్వేకు సంబంధించి ఎవరి నుంచైనా ఎటువంటి అభ్యంతరాలున్నా ఈనెల 31వ తేదీలోపు స్వీకరించాలని,ఆరో తేదీ నాటికి తుది జాబితాను సిద్ధం చేయాలని, పదో తేదీ నాటికి తుది జాబితాను ఫైనల్ లిస్టును ప్రచురించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సచివాలయాల అడ్మిన్ సెక్రటరీలు, వీఆర్ఓలు, వార్డు ఎమినిటీస్, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ఎంఎస్ఎంఈ ఆన్‌లైన్ చేయడంపైనా కమిషనర్ పలు సూచనలు చేశారు.మిస్సింగ్ సిటిజన్స్‌ను హౌస్ హెూల్డ్స్‌గా నమోదు చేసే విషయంపైనా చర్చించారు.ఈ మూడు సర్వేల విషయంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిర్ణీత గడువులోపు ఈ సర్వేలు పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్,టీపీఆర్వో శైలజ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ బిల్లుల పెంపుపై వైసిపి ఆధ్వర్యంలో పోరుబాట





● తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 27 :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరునెలల కాలంలో పెంచిన విద్యుత్ బిల్లులు పెంపు తక్షణమే ఉపసంహారంచుకోవాలని డిమాండ్ చేస్తూ వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు జిల్లా వైయసార్ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కురసాల కన్నబాబు,కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించి భారీ ర్యాలీతో రామారావు పేట సెక్షన్ 4 విద్యుత్ సబ్ స్టేషన్ను ముట్టడించారు. ఈ సందర్భంగా డివిజన్ ఎలక్ట్రికల్ సూపరింటేండెంట్ ఇంజనీర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు ఎన్నికల ముందు రేట్లు పెంచమని చెప్పి నిత్యావసరాలు, కరెంట్ చార్జీలు పెంచడం ఏంటని ప్రశ్నించారు. తమ నాయకుడు జగన్మోహన్రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో 9 గంటలు నిర్విరామంగా ఎక్కడా కరెంట్ కోతలు లేకుండా విద్యుత్ సరఫరా చేశారని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చెప్పేది ఒకటైతే చేసేది మరొకటి అన్నారు. ప్రజలను నమ్మించి మోసం చేసి అధికారం చెజిక్కించుకుని కేవలం తాను, తన మునుస్యులు బాగుకోసం ఎటువంటి కుట్రకైనా సిద్ధం అవుతారని దీనిలో భాగంగా అమరావతి నిర్మాణం పనులు చేపట్టుతున్నారని ఆరోపించారు. భవిష్యత్ పై చంద్రబాబు, ఆయన మనుష్యులు క్లారిటిగా ఉన్నారని ఎటువచ్చిన ప్రజలకే బాబు పాలన పై క్లారిటి లేదని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు.నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ పరిశోధకులుగా రాణించాలి




● డాక్టర్ ఎ మట్టారెడ్డి

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 27 :** స్థానిక ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) బీఎస్సీ, ఎమ్మెస్సీ మైక్రోబయాలజీ విభాగం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి
ఈవెంట్ " మైక్రో ఫీస్టా 2024" ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు. సూక్ష్మజీవ శాస్త్ర వ్యవస్థాపకులు, వ్యాధులకు కారణం సూక్ష్మక్రిములని కనుగొని రోగ నివారణకు బాటలు వేసిన ప్రముఖ ఫ్రెంచి జీవ శాస్త్రవేత్త లూయీ పాశ్చర్ 203వ జయంతి సందర్భంగా ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాల మైక్రో బయాలజీ విభాగం ఆధ్వర్యంలో " మైక్రో ఫీస్టా 2024" కార్యక్రమం ఘనంగా జరిగింది. లూయీ పాశ్చర్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థన గీతంతో ప్రారంభమైన ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ లూయీ పాశ్చర్ జీవశాస్త్ర రంగంలో చేసిన సేవను కొనియాడారు. ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలలలో మైక్రో బయాలజీ కోర్సును ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నామని,విద్యార్థులకు పాఠ్య ప్రణాళికతో పాటు పరిశోధనకు ఎక్కువ ప్రాధాన్యత కల్పిస్తున్నామని అన్నారు. అత్యాధునిక పరిజ్ఞానంతో కూడిన ప్రయోగశాలలో విద్యార్థులు కొత్త విషయాలు తెలుసుకుంటున్నారని తెలిపారు.కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు ఏమాత్రం తీసిపోకుండా డిగ్రీతో పాటు ప్రతీ విద్యార్థికి ఉద్యోగం వచ్చే దిశగా శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నన్నయ యూనివర్సిటీ డీన్ , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఎ మట్టారెడ్డి మాట్లాడుతూ సూక్ష్మజీవ శాస్త్రంలో అత్యుత్తమ అవకాశాలు ఉన్నాయని అన్నారు. మొదటిసారిగా రేబీస్ వ్యాధి కోసం టీకాను కనుకొనడమే కాకుండా, సూక్ష్మజీవ శాస్త్రంలో లూయీ పాశ్చర్ చేసిన సేవను కొనియాడారు.విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.మానవ జీవన విధానానికి సూక్ష్మజీవ శాస్త్రం తో ముడిపడి ఉన్న అనుబంధాన్ని తెలిపారు. మానవుడు ప్రకృతికి దగ్గరగా జీవించాలని అన్నారు. విద్యార్థులు ఉత్తమ పరిశోధకులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు.ఈ విధమైన సదస్సులు కొత్త ఆలోచనలకు,పరిశోధనలకు
మార్గదర్శకమవుతాయని తెలిపారు.ఈ సదస్సును నిర్వహించిన మైక్రో బయాలజీ విభాగానికి అభినందనలు తెలిపారు.తదుపరి ఉత్తమ ప్రాజెక్టులను రూపొందించిన విద్యార్థులను డాక్టర్ మట్టా రెడ్డి అభినందించారు.విద్యార్థులు రూపొందించిన వ్యాక్సిన్స్ మ్యాగజైన్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు డైరెక్టర్ డాక్టర్ నాయుడు జ్ఞాపికలను మరియు ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మైక్రో బయాలజీ విభాగాన్ని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణారెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,ఇంచార్జ్ మూర్తి, మైక్రో బయాలజీ విభాగాధిపతి
వి.అనిల్,వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ బి శ్రీను,డాక్టర్ కె.నరసింహమూర్తి, అధ్యాపకులు మాధవి రత్నప్రియ,సుభాషిని,అలీ తదితర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే శాశ్వతమైన ఆస్తి విద్య



● ఉపసర్పంచ్ వలవల వెంకటేశ్వరరావు.

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 27 :** పండూరు గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గ్రామ ఉప సర్పంచ్ వలవల వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో పాఠశాల సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ బడి ప్రాముఖ్యత తెలియజేస్తూ పిల్లల భవిష్యత్తుకు గ్రామ పెద్దలు కానీ నాయకులు కానీ ఎవరైనా సరే పాఠశాల లో పిల్లలకు మంచి విద్యను అందించే విధంగా అందరూ పనిచేస్తారు అని తెలియజేశారు.ఈ మధ్యకాలంలో విదేశీ పర్యటన ముగించుకుని తిరిగి స్వదేశానికి వచ్చిన తర్వాత ఆయన పండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సందర్శించి విదేశీ విద్యలో విద్యార్థుల క్రమశిక్షణ, తదితర అంశాలపై పాఠశాల పిల్లలకు వివరించి విద్య యొక్క గొప్పతనం తెలియజేశారు.ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇచ్చే శాశ్వతమైన ఆస్తి ఏదైనా ఉంటే అది విద్య అని ఈ సందర్భంగా పిల్లలకు తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థులు తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకునే పాఠశాల ప్రాంగణం లో విద్యను క్రమశిక్షణతో అభ్యసించాలని, తమ చదువుతున్న పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తెచ్చే విధంగా విద్యార్థులు చదువు ఉండాలని ఈ సందర్భంగా పిల్లలను కోరారు.ఈ సందర్భంగా పాఠశాల పిల్లలందరూ ఉప సర్పంచ్ కు స్వదేశాగమన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు,పంచాయతీ వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆట వస్తువులు అందజేత



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 27:** విద్యార్థులకు శుక్రవారం ఆటల వస్తువులు అందజేశారు. మండల కేంద్రంలోని ఖండ్రికపేట ఎంపిపి పాఠశాల నందు విద్యార్థులందరికీ ఉపయోగకరమైన ఇండోర్ గేమ్స్‌నకు సంబంధించి స్పోర్ట్ కిట్లను సుమారు రూ. 5వేల ఖర్చుతో పాఠశాల ఉపాధ్యాయులు పిల్లి రాంబాబు ఏర్పాటు చేశారు. ఎంఇఓ భమిడిపాటి అప్పాజీ, హెచ్ఎం అద్దరి శ్రీనివాసరావు చేతులమీదుగా స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఇందులో భాగంగా క్యారం బోర్డ్స్,చెస్‌బోర్డ్స్, వైకుంఠపాళి, లూడో, మొదలైన స్పోర్ట్స్ మెటీరియల్ విద్యార్థులకు అందజేస్తూ విద్యార్థులు చదువుతోపాటు శారీరకంగా, మానసికంగా దఢత్వాన్ని పెంచుకోవాలని ఆటపాటలందు రాణించాలని ఎంఈవో అప్పాజీ ఆకాంక్షించారు.

## కరెంటు చార్జీలు తగ్గించాలి



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్,డిసెంబర్ 27:** పెంచిన కరెంటు చార్జీలు తక్షణమే తగ్గించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. పార్టీ పిలుపు మేరకు తాడేపల్లిగూడెం అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొట్టు సత్యనారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయం నుంచి నాయకులు, కార్యకర్తలు ప్రదర్శనగా తరలి వెళ్లారు. హౌసింగ్ బోర్డ్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ధర్నా నిర్వహించారు. విద్యుత్ చార్జీలు తగ్గించాలంటూ నినాదాలు చేశారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ముప్పిడి సంపత్ కుమార్, కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, వెలిశెట్టి నరేంద్ర కుమార్, కైకాల శ్రీనివాస్, పరిమి తులసీదాస్, బొద్దాని శ్రీనివాస్, చామన సూర్యచంద్రరావు, జడ్డు హరిబాబు, పొట్ల ఏడుకొండలు, బండారు నాగు, గుండుమోగుల సాంబయ్య, దాకే పండియ్య, గోతియ్య, బోనం వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి ఘన నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**అమలాపురం టౌన్, పెన్ పవర్, డిసెంబర్ 27:** స్థానిక గడియారం సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ప్రధాని పద్మవిభూషణ్ డాక్టర్ మన్మోహన్ సింగ్ మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం వ్యక్తం చేసినారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ 10 సంవత్సరాల కాలంలో ఆధార్ ఉపాధి హామీ తెలంగాణ ఏర్పాటు, భారత ఆర్థిక సంస్కరణలో కీలక పాత్ర పోషించారని రాజనీతిజ్ఞుడు, వినయం, జ్ఞానం మూర్తిభవించిన గొప్ప వ్యక్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అమలాపురం కోఆర్డినేటర్ అయితాబత్తుల సుభాషిణి, అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముషిణి రామకృష్ణ రావు, నిమ్మకాయల ప్రసాద్, పేరి శర్మ, దేవరపల్లి రాజేంద్ర బాబు, సుగ్గు ప్రసాద్, మొల్లేటి వెంకటేశ్వరరావు, పులుసుగంటి ప్రకాష్, అయితాబత్తుల కుమార్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## అనపరాజుపేటలో క్రిస్మస్ వేడుక



**జగ్గంపేట(గండేపల్లి), పెన్ పవర్, డిసెంబర్ 27:** గండేపల్లి మండలం మల్లేపల్లి గ్రామంలో అనపరాజుపేటలో పాస్టర్ తిమోతి, జాషువ ఆధ్వర్యంలో క్రిస్మస్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రెవ స్మైల్ ఫీలిప్, పాస్టర్ జాన్ వెస్లీ, పాస్టర్ డాక్టర్ యేబు, రాంబాబు, గాయకులు తరుణ్ రాయ్ విచ్చేసారు. యేసు ప్రభు గురించి కొన్ని వాక్యాలు చేసారు. అనంతరం ఈ క్రిష్మస్ వేడుకకు విచ్చేసినటువంటి ముఖ్య అతిధులకు పూల మాల వేసి సాలువా కప్పి సత్కరించారు.

## డిఎస్ఓను కలిసిన వినియోగదారుల సంఘం ప్రతినిధులు



**ముమ్మిడివరం, పెన్ పవర్, డిసెంబర్ 27:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పౌర సరఫరాలశాఖ అధికారి ఏ.ఉదయ భాస్కర్ ను ముమ్మిడివరం – ఎయిమ్స్ కళాశాల ప్రాంగణంలో ఉన్న కార్యాలయంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా వినియోగదారులు సంఘం అధ్యక్షులు అరిగెల వెంకట రామారావు, ప్రధాన కార్యదర్శి జి ఎన్ రావు (పండు భవాని ), కోశాధికారిజి. రవికుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. డి ఎస్ ఓ –ఉదయ భాస్కర్ కు శాలువా కప్పి సత్కరించారు. వినియోగదారుల సంఘం తరుపున తాము ప్రచురిస్తున్న కన్స్యూమర్స్ వాయిస్ (మినీసమాచార పత్రిక ),చేసిన కార్యక్రమాల వివరాలు, సంఘం తరపున అధికారులను కలిసి ఇచ్చిన వినతిపత్రాలు వివరాలు వున్నపేపర్ క్లిప్పింగ్స్, వున్నఫైల్ అందచేసి, జిల్లా, మండల స్థాయి కమిటీల్లో తమ సంఘానికి అవకాశం కల్పించాలి అని కోరారు.. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో జరిగిన. కార్యక్రమ వివరాలు ఫైల్ పరిశీలించి, చేసిన కార్యక్రమాలు తెలుసుకుని సంఘ ప్రతినిధులను అభినందించారు. తమ శాఖ ద్వారా చేసే కార్యక్రమాలు తెలియజెస్తాము అని, మీరు కూడా కార్యక్రమాలు లో పాల్గొనాలని అన్నారు

# మెరుగైన ప్రామాణిక వైద్య విధానాలను పాటించాలి

జిల్లా కలెక్టర్ షణ్మోహన్





**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 27 :**మాతా,శిశు మరణాలను నివారించేందుకు మరింత మెరుగైన ప్రామాణిక వైద్య విధానాలను పాటించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి వైద్యాధికారులను కోరారు.శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ వివేకానంద సమావేశ హాలులో పిండలింగ నిర్ధారణ నిషేద చట్టం (పిసిపిఎన్డిటి) అమలు, మాతా, శిశు మరణాల నివారణ అంశాలపై జిల్లా స్థాయి కమిటీల సమావేశాలు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధ్యక్షతన జరిగాయి. సమావేశంలో గడచిన రెండవ త్రైమాస కాలంలో ప్రసూతి సమయంలో జరిగిన 7 మాతా మరణాలు, 3 శిశు మరణాలకు కారణాలను విశ్లేషించి, దురదృష్టకరమైన అటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా నివారించేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఆయన వైద్యాధికారులతో సమీక్షించారు. సమావేశంలో సంక్లిష్టమైన, హైరిస్క్ గర్భిణుల ఆరోగ్యాన్ని పరిశీలించి ముందు జాగ్రత్తలు తీసుకునేందుకు అవసరమైన ఎకో-కార్డియోగ్రఫీ పరీక్షలు పిహెచ్సి, సిహెచ్సీ స్థాయిలో అందుబాటులో లేనందున అత్యవసర సమయాల్లో ఈ పరీక్షలను దగ్గరలోని ప్రయివేట్ డయాగ్నస్టిక్ సెంటర్ లలో ఆసుపత్రి నిధులతో చేయించేందుకు ఆయన ఆమోదం తెలిపి, ఈ సేవలను మాతా శిసుమరణాల నివారణకు నిర్ధేశించిన స్టాండర్డ్ ఆపరేషన్ ప్రోసీజర్ లో చేర్చాలని వైద్యాధికారులకు సూచించారు. తొలి మాసాల్లోనే గర్భధారణల గుర్తింపు, నమోదు, మాండిటరీ టెస్టుల నిర్వహణ, గర్బస్థ పిండ ఆరోగ్య పరిశీలన, గర్భిణి పోషణ పర్యవేక్షణ వంటి అంశాలను ఎఎన్ఎంలు,ఆశావర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తల సహకారంతో సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. హైరిస్క్ కేసులను పరిస్థితి విషమించే వరకూ ఆగకుండా అవసరమైన అత్యవసర సేవల నిమిత్తం తగిన ముందే జిల్లా అసుపత్రికి పంపాలన్నారు.అలాగే పిసిపిఎన్డిటి కమిటీ సమావేశంలో నిబంధనలు పాటిస్తున్న 2 క్రొత్త ఆల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లుకు, ఒక ఎఆర్టి క్లినిక్ కు అనుమతి,మరో రెండు స్కానింగ్ సెంటర్లకు సంబంధించి యంత్రాలు, అడ్రసు మార్పులను సభ్యుల ఆంగీకారంతో జిల్లా కలెక్టర్ ఆమోదం తెలిపారు. అలాగే పిసిపిఎన్డిటి చట్టం ప్రకారం స్కానింగ్ సెంటర్లపై డెకాయ్ ఆపరేషన్ల నిర్వహణకు డివిజనల్ కమిటీలు జరిపిన ఖర్చులకు కమిటీ ఆమోదం తెలిపింది.ఈ సమావేశంలో డిఎంహెచ్ఓ డా.జె.నరసింహనాయక్,జిజిహెచ్ హెచ్ఓడిలు డా.ఎ.విష్ణువర్దన్, డా.రమాదేవి, డాఎస్.నందీశ్వరీ, డా.బి.అనూరాధ, డా.బి.ఆర్.కే.రాంబాబు, డా.సౌజన్య, వైద్యాధికారులు డా. ఐ.ప్రభాకర్, డా.పి.సరిత, డా.బి.సురేఖ, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కె.వెంకటేశ్వరావు (చేంజెస్), పి.చక్రపాణి (నీడ్), యండి.బీబీసపూరా (సాస్), పిహెచ్సిలు,సిహెచ్సిల వైద్యులు పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఉండవల్లి శ్రీదేవి





**సఖినేటిపల్లి ,పెన్ పవర్ డిసెంబర్ 27:**
స్థానిక మండలం అంతర్వేది గ్రామంలో వేంచేసి ఉన్న నవ నారసింహ క్షేత్రాలలో ప్రముఖమైన లక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర మాదిగ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు వారికి ఆలయ అర్చక స్వాములు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనానంతరం వేద ఆశీర్వచనం అందించారు
అలాగే బహుళ ద్వాదశి సందర్భంగా స్వామివారికి శాంతి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ పి విజయసారధి, అర్చకులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# కోస్టల్ బ్యాంక్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం





**గంగవరం/ రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 27:**రాజమండ్రి పట్టణంలో కోస్టల్ బ్యాంకు రజతోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఉచిత కంటి, దంత, గాస్ట్రో మరియు షుగర్, బీపీ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ కురం అప్పారావు మాట్లాడుతూ బ్యాంకు సేవా కార్యక్రమాల్లో భాగంగా మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రాంతీయ ప్రజల అభివృద్ధికి మా బ్యాంకు మరియు సిబ్బంది పని చేస్తున్నామన్నారు. అనంతరం ప్రజలకు కంటి, దంత, గాస్ట్రో మరియు షుగర్, బీపీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో బ్యాంకు సిబ్బంది.నరసింగరావు, సాయి సింధూజ, సాయి కుమార్,.సుబ్రహ్మణ్యం,.శ్రీనివాసరావు,.ప్రసాద్ ఆడిటర్ నాగేశ్వరరావు శర్మ పాల్గొన్నారు

# తీర భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





**అధికారులకు కలెక్టర్ ఆదేశం**

**కాకినాడ.పెన్ పవర్ డిసెంబర్ 27 :**సముద్ర తీరలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా తీరభద్రతపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లాస్థాయి కోస్టల్ సెక్యూరిటీ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ షణ్మోహన్..ఏపీ మెరైన్ సెక్యూరిటీ పోలీస్ అడిషనల్ ఎస్పీ మధుసూదనరావు, మత్స్య, ఇండియన్ కోస్ట్ గార్డ్, కాకినాడ పోర్టు, నేవీ తదితర శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. సముద్ర తీర భద్రతపై తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాకినాడ సముద్ర తీర ప్రాంతాల్లో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నందున అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. వారం చివరి రోజు, పండుగల సందర్భాల్లో ఎక్కువ సంఖ్యలో ప్రజలు సముద్ర తీరానికి వస్తున్నారని, అదేవిధంగా మత్స్యకారులు వేట సందర్భాల్లో ఎటువంటి మరణాలు సంభవించకుండా తీర భద్రత సిబ్బంది ఇతర శాఖల సిబ్బందిని సమన్వయం చేసుకొని షెడ్యూల్ ప్రకారం పెట్రోలింగ్ చేయాలన్నారు. సముద్ర స్నానాల సమయంలో ప్రజలు సముద్రం లోపలికి ఎక్కువగా వెళ్లకుండా భద్రతా సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. మత్స్యకారులు వేట సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వాతావరణ మార్పులపై మత్స్యకార ప్రాంతాల్లో అధికారుల బృందం నిరంతరంగా అవగాహన సదస్సులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా గజ ఈతగాళ్లు, లైఫ్ జాకెట్ లు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచాలన్నారు. కాకినాడ ఎన్టీఆర్ బీచ్, సూర్యారావుపేట, ఉప్పాడ బీచ్ ల వద్ద మరింత సమర్థవంతంగా భద్రత చర్యలు చేపట్టేందుకు అవసరమైన వాచ్ టవర్స్, పబ్లిక్ అడ్రసింగ్ సిస్టం, బోట్లు ఏర్పాటుకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఇండియన్ కోస్ట్ గార్డ్ సహాయక ఇంజనీర్ డీ.ధనుంజయ్, జిల్లా మత్స్య శాఖ అధికారి కరుణాకర్, నేవీ లెఫ్టినెంట్ కమాండర్ ఆవేశ్‌బీ వాకలపుడి మెరైన్ సీఐ రామ్మోహన్ రెడ్డి, ఇతర మెరైన్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ చార్జీలు పెంచిన ఘనత చంద్రబాబుదే - వనిత





**గోపాలపురం పెన్ పవర్ డిసెంబర్ 27:**
విద్యుత్ చార్జీలను పెంచిన ఘనత చంద్రబాబు నాయుడు దే అని మాజీ హెూంమంత్రి తానేటి వనిత ఆరోపించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు విద్యుత్ చార్జీల పెంపును నిరసిస్తూ గోపాలపురంలో శుక్రవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫర్ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏడిఏ రవిశంకర్కు అందజేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో విద్యుత్ చార్జీలు అడ్డుపెట్టుకొని సీఎం చంద్రబాబు నాయుడు బాదుడే బాదుడు అనే కార్యక్రమం నిర్వహించారన్నారు. ప్రస్తుతం ఆయన చేస్తున్న పని ఏమిటి అని ప్రశ్నించారు. మాయమాటలు చెప్పే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం దేవరపల్లి ఎంపీపీలు ఉండవల్లి సత్యనారాయణ, కె వి కె దుర్గారావు, జడ్పిటిసి కే లలిత, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వెలగా శ్రీరామమూర్తి, పోతిరెడ్డి నాగరాజు, ఎస్ కే వల్లి, కప్పల వరలక్ష్మి, ఆచంట అనసూయ, నియోజకవర్గంలోని ఆయా గ్రామాలకు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాజకీయ కోవిదుడు మన్మోహన్ సింగ్- వనిత



**గోపాలపురం పెన్ పవర్ డిసెంబర్ 27 :**రాజకీయ కోవిదుడు స్వర్గీయ మన్మోహన్ సింగ్ అని రాష్ట్ర మాజీ హెూంశాఖ మంత్రి తానేటి వనిత కొనియాడారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా గోపాలపురంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్మోహన్ సింగ్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూసం రామ్మోహన్ రెడ్డి, వెలగా శ్రీరామమూర్తి, ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, నరహర శెట్టి రాజేంద్రప్రసాద్, పోతిరెడ్డి నాగరాజు, కప్పల వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కంటివెలుగు కార్యక్రమం లో నేత్ర శస్త్ర చికిత్సలు కోసం తరలింపు.



**కురుపాం ,పెన్ పవర్, డిసెంబరు -27,** జిల్లా కలెక్టర్ మరియు జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్ శ్యామ్ ప్రసాద్ వారి ఆదేశాలమేరకు జిల్లాలో నిర్వహిస్తున్న ప్రత్యేక కంటి వెలుగు కార్య క్రమం లో బాగంగా గుమ్మలక్ష్మీపురం,కురుపాం మండలంలో వున్న సచివాలయంల పరిధిలో వున్న గ్రామాలలో గత రెండు నెలలుగా నిర్వహిస్తున్న నేత్ర వైద్య శిభిరం లలో చేసిన నేత్ర పరీక్షలలో కేటరాక్ట్(అంతర కుసుమం) టేరిజియం(కొయ్యకండ) వున్న వారిని గుర్తించి వారికి ఉచితంగా శస్త్ర చికిత్సలు కోసం ఈ రోజు కురుపాం సామజిక ఆరోగ్య కేంద్రం నుండి పుష్ప గిరి కంటి ఆసుపత్రి విజయ నగరం కి తరలించి రేపు శస్త్ర చికిత్సలు నిర్వహిస్తామని మన్యం జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి తెలిపారు.వీరందరికీ ఉచిత రవాణా,వసతి, భోజనం, కళ్ళ జొళ్ళు,మందులు సౌకర్యాలు కల్పిస్తామని చెప్పారు. శస్త్ర చికిత్సలు కు వెళుతున్న రోగులకు పలు సూచనలు,జాగ్రతలు వివరించారు. ఈ కార్యక్రమం ద్వారా మా లాంటి పేదలకు కంటి చూపును తెప్పించే బాధ్యత జిల్లా కలెక్టర్ మరియు చైర్మన్ గారు తీసుకొని అన్ని సదుపాయాలు కల్పిస్తున్న జిల్లా అంధత్వ నివారణ సంస్థ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్య క్రమంలో ఆరోగ్యమిత్రమరియు ఆషా కార్య కర్తలు పాల్గొన్నారు.

# "నవనిర్మాణ సమితి" గిరిజనుల త్రాగునీటి కష్టాలు తీర్చేను...!

మారుమూల గ్రామాల్లో తాగునీటి పథకాలు ప్రారంభం



**కొయ్యూరు,పెన్ పవర్ డిసెంబర్ 27:** మారుమూల గ్రామాల్లో నవనిర్మాణ సమితి గిరిజనుల త్రాగునీటి కష్టాలను తీర్చేను అని స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ అన్నారు. మండలంలోని మారుమూల బూదరాళ్ల పంచాయితీ పరిధిలో సాకులపాలెం, బొడ్డుమామిడి రెండు గ్రామాల్లో నవ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన తాగునీటి పథకాలను శుక్రవారం స్థానిక సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, పంచాయితీ సభ్యులు సంజీవ్, నవ నిర్మాణ సమితి సీనియర్ మేనేజర్, అడ్వాకసీ కె రవి కుమార్ , టెక్నికల్ డైరెక్టర్, జె ఎస్ వేణుగోపాల్, జూనియర్ ఇంజినీర్, కె బుజ్జిబాబు తదితరులు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ మాట్లాడుతూ... మారుమూల బూదరాళ్ల పంచాయితీ పరిధి గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి, ప్రభుత్వంతో పాటు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని కోరుతూ, పంచాయితీ పరిధిలో అన్నీ గ్రామాలకు తాగునీటి సదుపాయలు, కల్పించడానికి అనేక ప్రయత్నాలు చేస్తున్నట్లు సర్పంచి, సాగిన ముత్యాలమ్మ, వార్డ్ సభ్యులు సంజీవ్ లు తెలిపారు. కావున ఈ సదా అవకాశాన్ని గిరిజనులంతా సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.
ఈ కార్యక్రమంలో రెండు గ్రామాల పెద్దలు, మహిళలు, యువతీ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్వసభ్య సమావేశానికి అధికారులు డుమ్మా




- అలసత్వం తగదు-జవాబుదారీగా వ్యవహరించాలి
- మంచి ఆర్థికవేత్తను కోల్పోయాం ఎంపీ బోస్

**కాజులూరు,పెన్‌పవర్,డిసెంబర్27:** ఎంపీపీ మాత భారతి అధ్యక్షతన శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ హాజరయ్యారు.ముందుగా ఎంపీడీవో జే.రాంబాబు అజెండా అంశాలు వివరించారు.అనంతరం మండల అధికారులతో ఆయాశాఖలకు సంబంధించి మండలంలో జరుగుతున్న అభివృద్ధి, చేయాల్సిన పనులను వివరించాలని సూచించారు.ప్రధానంగా తాగునీరు,రోడ్లు,హౌసింగ్ పై సర్పంచ్‌లు పలు సమస్యలను లేవనెత్తారు.దీనికి అధికారులు వివరించిన శైలుపై ఎంపీ బోస్ మండిపడ్డారు.తాగునీరు సమస్యపై మంజేరు సర్పంచ్ ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కి వివరించారు. గొల్లపాలెం నుంచి మంజేరుకు తాగునీరు అందిస్తామని మూడు నెలల కిందట చెప్పారు. ఇప్పటి వరకు పట్టించుకున్నదాఖలాలు లేవని సమావేశంలో ప్రశ్నించారు.అలాగే ఐసీడీఎస్‌కు సంబంధించి శీల గ్రామంలో అంగన్వాడీ నూతన బిల్డింగ్ పనులు పూర్తైనా నేటికి ప్రారంభానికి నోచుకోకపోవడం ఏమిటని శీల గ్రామ సర్పంచ్ కోమలి వెంకటరమణ సమావేశంలో లేవనెత్తారు.దానికి సూపరవైజర్ సమాధానం ఇస్తూ అంగన్వాడీ బిల్డింగ్‌పనులుపూర్తికాలేదని వివరించారు.అయితే ప్రస్తుతం అంగన్వాడీ బిల్డింగ్‌లో మేకలు పడుకుంటున్నాయని ఆయన గుర్తుచేశారు.అలాగే అయితపూడి సర్పంచ్ పెద్దిరెడ్డి చంద్రరావు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.దీంతో సంబంధిత అధికారులను వివరణ ఇవ్వాలంటూ ఎంపీడీవో సూచించారు.అధికారులు చెప్పిన సమాధానం సరిగా లేదంటూ ఎంపీ బోస్ ఆగ్రహం వ్యక్తం చేశారు.అనంతరం వెలుగు ఏపీఎం సురేష్, ఉపాధిహామీ పథకం ఏపీవో వెంకటలక్ష్మి, డాక్టర్ శ్రేయ,పశు వైద్యులు తదితరులు మాట్లాడారు. ఎంపీపీ మాత భారతి మాట్లాడుతూ సమావేశానికి అధికారులు, సభ్యులు హాజరు కావాలన్నారు.తమ సమస్యలను సర్వసభ్య సమావేశంలో వివరించాలని, మండల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆమె కోరారు. అనంతరం ఎంపీడీవో జె.రాంబాబు 2024-25 సంవత్సరానికి సంబంధించి బడ్జెట్ ప్రవేశపెట్టారు.రూ.13లక్షలు వరకు బడ్జెట్ అంచనా వేయడం జరిగిందన్నారు.అనంతరం ఎంపీ బోస్ మాట్లాడుతూ మూడు నెలలకు ఒకసారి నిర్వహిస్తున్న మండలపరిషత్ సమావేశానికి అధికారులు హాజరు కాకపోవడంపై విచారం వ్యక్తం చేశారు.అధికారులు అంటే జవాబుదారీగా వ్యవహరించాలన్నారు.సర్వసభ్య సమావేశానికి ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు.మండల పరిషత్ సమావేశానికి డుమ్మా కొట్టడం సరైనవిధానం కాదని వ్యాఖ్యానించారు.మండలంలో ఎంత ఆయకట్టు ఉందనేది ప్రజలకు ఎలా తెలుస్తుందని ఆయన ప్రశ్నించారు.ప్రజల అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు .ఎన్‌ఆర్‌ఈఈ జీఎస్ అధికారులు ఉపాధి కూలీలకు ఇచ్చే రూ.300 లలో 10శాతం కోత విధించడం సమంజసం కాదని ఆయన సూచించారు. ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అని గుర్తుచేశారు.పేదరికాన్ని తగ్గించాలనే ఉద్దేశంతో ఈ పథకం పెట్టడం జరిగిందన్నారు. పేదల డబ్బులపై కోత విధించడం అంటే దేశానికి ద్రోహం చేయడమే అని బోస్ గుర్తుచేశారు. దేశం మంచి ఆర్థికవేత్తను కోల్పోయిందన్నారు. మండల బడ్జెట్ రూ.13 లక్షలంటే బాధాకరం అన్నారు.ఇసుక ఉచితం చేయడంతో ఆదాయం ఉండదని పేర్కొన్నారు. తహశీల్దార్ శివకుమార్ డిప్యూటీ కలెక్టర్ ప్రమోషన్ రావడంతో ఎంపీ ఆయన్ని అభినందించారు. నాలుక ఎలా తిరిగితే అలా మాట్లాడటం సంస్కారం అనిపించుకోదని ,ఎవరికైనా భాష ముఖ్యం అని గుర్తుచేశారు. ఎమ్మెల్యే స్థాయి నాయకులే అలా మాట్లాడుతన్నారంటూ ఎంపీ పిల్లి సుభాష్ చంద్రబోస్ వ్యాఖ్యానించారు. ఇకపై అధికారుల అలసత్వం తగదంటూ ఆయన హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఎంపీపీ భారతి,జడ్పీటీసీ వనంఉ వెంకట సుబ్బారావు, వైస్ ఎంపీపీలు,రేఖాడి విజయ, పెద్దిరెడ్డి ,మాత మురళి, వెంకటరమణ,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, అధికారులు , తదితరులు హాజరయ్యారు.

# కళాకారులకు సేవ చేయడం ఓ భాగ్యం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 27:** అనారోగ్యంతో, ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతున్న పేద కళాకారులకు సాయం చేయడం ఓ భాగ్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం 151 నెలవారి సభా కార్యక్రమం స్థానిక గీతా మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పద్మనాభుని మురళీమోహన్ కు గౌరవ సత్కారం చేశారు. సినీనటుడు, రచయిత, గాయకుడు, ఉత్తమ ఉపాధ్యాయుడు మేడిచర్ల సత్యనారాయణ మూర్తి మొయ్యేరు కి కళా సత్కారం నిర్వహించారు. పరిమళ్ల గ్రామ కార్యదర్శి దేవబత్తుల నాగదేవికి ఉత్తమ ఉద్యోగ సేవ పురస్కారం అందజేశారు. ప్రమాదంలో గాయపడి సస్త్ర చికిత్స చేయించుకున్న సీనియర్ నటుడు జోశ్యుల కేశవరావుకు ఆర్థిక సత్కారం చేశారు. ఉపాధ్యక్షుడు ఏలూరి జగదీష్ అధ్యక్షత వహించారు.
ముఖ్య అతిథులుగా తెదేపా నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల మల్లికార్జునరావు, కోనసీమ జిల్లా డ్వామా ఏపీడీ జీవీకే మల్లికార్జునరావు, తెదేపా నాయకుడు గొర్రెల శ్రీధర్ పాల్గొన్నారు. బంగారు వర్తక సంఘం అధ్యక్షుడు పొన్నగంటి లక్ష్మీనారాయణ జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రవాసాంధ్ర హరికథ కళాకారిణి యాళ్ళబండి భువనేశ్వరి ప్రార్థన నిర్వహించారు. బీసీ సంఘం నాయకులు బొద్దాని శ్రీనివాస్, విశ్రాంత ఎంఈఓ లు ఏవి రామరాజు, పి శేషు, కార్యదర్శుల సంఘ నాయకుడు ఆర్ వి బ్రహ్మం మాట్లాడారు. సంఘం ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ సభ నిర్వహించారు.
ఉపాధ్యక్షుడు జెకె కృష్ణ, కోశాధికారి మాస బాబురావు, గౌరవాధ్యక్షురాలు కె శారద పాల్గొన్నారు.
మేడిచర్ల సత్యనారాయణమూర్తి బృందం సంగీత విభావరి నిర్వహించారు.

# గోపాలపురం మార్కెట్లో నెమలి కోణ సముద్రపు చేప



**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 27:**
గోపాలపురం చేపల మార్కెట్ కి నెమలి కోన అనే సముద్రపు చేప వచ్చింది. స్థానిక చేపల వ్యాపారి వెంకటరావు ఈ సముద్రపు వైజాగ్ నుండి తీసుకువచ్చారు. సుమారు 165 కేజీల బరువున్న ఈ చేపను దాదాపు 50 వేల రూపాయల వరకు కొనుగోలు చేసినట్లు తెలిపారు. మెట్ట ప్రాంతమైన ఈ ఏరియాలో చిన్న చిన్న చెరువుల్లో చేపలు తప్పా పెద్ద చేపలను ఈ ప్రాంతపు వాసులు ఎప్పుడో చూడలేదు. ఒక్కసారిగా రహదారి పక్కన భారీ చేపను చూడడంతో జనాలు ఆశ్చర్యానికి గురయ్యారు. ఆ నోట ఈ నోట నెమలి కోన చాప గురించి తెలుసుకున్న జనం ఆ చేపను చూడడానికి తండోపతండాలుగా తరలివస్తున్నారు. అయితే గత కొన్ని నెల నుండి సముద్రపు చేపలను తెచ్చి ఈ ప్రాంతపు వాసులకు విక్రయిస్తున్నట్లు వ్యాపారి వెంకట్రావు చెప్పారు.

# మాజీ ప్రధానికి నివాళులు అర్పించిన దాట్ల సుబ్బరాజు

**ముమ్మిడివరం,పెన్ పవర్,డిసెంబర్ 27:** స్థానిక మండలం ముమ్మిడివరం నగర పంచాయతి లో భారత దేశ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కి నివాళులు అర్పించిన ఆంధ్రప్రదేశ్ విప్ దాట్ల సుబ్బరాజు.ఆయన మాట్లాడుతూ మన్మోహన్ సింగ్ ప్రధానిగా,ఆర్థిక మంత్రిగా, రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ గా భారత దేశానికి ఎనలేని సేవ చేశారని,ఆర్థిక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నగర పంచాయతి కమీషనర్ పి.రవివర్మ,చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, చెల్లి అశోక్,యాళ్ల ఉదయ్, ములపర్తి బాలకృష్ణ కూటమి నాయకులు పాల్గొన్నారు.



# గ్రామ వాలంటీర్లను విధుల్లోకి తీసుకోవాలి

**ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వాలంటీర్లకు ఉద్యోగ భద్రత కల్పించి పదివేల వేతనాలు చెల్లించాలి.**

**సిఐటియు జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు.**

**అల్లూరి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, డిసెంబర్ 27.** గ్రామ వాలంటీర్లు చేపట్టిన మూడు రోజుల నిరసన కార్యక్రమం రెండవ రోజు కూడా యధావిధిగా కొనసాగింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు అవుతున్నప్పటికీ గ్రామ వార్డు వాలంటీర్లకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని సిఐటియు జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు, అల్లూరి జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు ప్రభుత్వంపై మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలో గ్రామ వాలంటీర్లు చేస్తున్న మూడు రోజుల నిరసన కార్యక్రమం లో పాల్గొని నిరసన దీక్షలో సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. గ్రామ వార్డు వాలంటీర్లను ఉద్యోగ భద్రత కల్పించి పదివేల రూపాయలు వేతనాలు చెల్లిస్తామని కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేర్చలేదని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెండు లక్షల 50 వేల మంది గ్రామ వార్డు వాలంటీర్స్ కన్నెరా చేస్తే ప్రభుత్వం కూలిపోతుందన్నారు. వాలంటీర్లను విధుల్లోకి తీసుకోకపోతే రెండు లక్షల 50 వేల మందితో రాజధాని ప్రాంతాన్ని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అన్ని పార్టీలు కూడా వాలంటీర్లకు మద్దతు ఇస్తుందని, అంతర్గతంగా కూటమి నాయకులు కొందరు మద్దతు తెలుపుతున్నారన్నారు. వాలంటీర్లకు అన్నివేళలా సిఐటియు మద్దతుగా ఉంటుందన్నారు. గ్రామ వాలంటీర్ల దీక్షకు సంఘీభావం తెలిపిన వైసిపి అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి జగబంధు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాలంటీర్లను నమ్మించి గొంతుకోసాడని, చంద్రబాబును నమ్మి వాలంటీర్లు మోసపోయారని అన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆడపిల్లలపై గతంలో మాట్లాడిన మాటలు ఏమయ్యాయని.. ఇప్పుడు అధికారంలో ఉండి ఎక్కడ దాక్కున్నారని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా కారణాలు చెబుతుందని, ముఖ్యంగా గిరిజనుల మీద ప్రేమ లేదన్నారు. సచివాలయ ఉద్యోగులను క్రమబద్ధికరించి ఉండకపోతే వారిని కూడా విధులో నుండి తొలగించే వారని, గత ముఖ్యమంత్రి ఉద్యోగ భద్రత కల్పించి సచివాలయ ఉద్యోగులకు మంచి పని చేశారు అన్నారు. వాలంటీర్లు పోరాటం చేయాలని,
వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మద్దతు గ్రామ వార్డు వాలంటీర్లకు ఉంటుంది అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా గ్రామ వాలంటీర్లను విధుల్లోకి తీసుకొని 10వేల గౌరవ వేతనం, బకాయి పడ్డ 6 నెలల వేతనం తక్షణమే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం వాలంటీర్ల నిరసన వేదికలో వచ్చిన సిపిఎం మండల కార్యదర్శి కొర్ర త్రినాథ్ గ్రామ వాలంటీర్ల నిరసన దీక్షకు సంఘీభావం ప్రకటించారు. గ్రామ వార్డు వాలంటీర్ల సమస్యలపై ఈ నెల 26, 27, 28 తేదిలలో నిరసన కార్యక్రమం ఉంటుందన్నారు. గ్రామ వాలంటీర్లను సంఘభావం తెలిపిన వారిలో వైసిపి మండల అధ్యక్షుడు పాంగి పద్మారావు, సిఐటియు నాయకులు శంకర్రావు, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎం ఎం శ్రీను, వాలంటీర్స్ మండల అధ్యక్షులు గొల్లోరి దేవా, మండలంలో గల గ్రామ వాలంటీర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# కడప నుంచే ప్రక్షాళన....



**కడప, డిసెంబర్ 27, పెన్ పవర్:** వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు ఇప్పుడు కడపజిల్లాయే పెద్ద సమస్యగా మారింది. తన సొంత ఇంటిని చక్కదిద్దుకోవడానికే ఆయన ఎక్కువ సమయం వెచ్చించాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 2019 నుంచి 2024 వరకూ చంద్రబాబును ఇబ్బందిపెట్టినట్లుగానే,నాడు కుప్పం నియోజకవర్గంతో పాటు చిత్తూరు జిల్లాను లక్ష్యంగా చేసుకున్నట్లే ఇప్పుడు పులివెందులతో పాటు కడపజిల్లాను కూడా చంద్రబాబు అండ్ టీం టార్గెట్ చేసింది. అందుకే జగన్ ఎక్కువగా బెంగళూరు నుంచిపులివెందులకు తిరుగుతూ కడప జిల్లా నేతలతో సమావేశమవుతూ వారు జారిపోకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సొంత జిల్లాలో తనకు గత ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవం మళ్లీ రాకుండా ప్రయత్నాలను ప్రారంభించారు.. వచ్చే నెల మూడో వారం నుంచి జగన్ జిల్లాల పర్యటన చేస్తానని చెప్పారు. అయితే మిగిలిన జిల్లాల్లో నేతలు, క్యాడర్ కొంత బాగానే ఉన్నప్పటికీ కడప జిల్లాలోనే పార్టీ బలహీనమయిందంటున్నారు. కడప జిల్లాలో పార్టీ నేతలు కూడా పెద్దగా వైసీపీకి ఉపయోగపడకుండా మౌనంగా ఉన్నారని భావిస్తున్నారు. 2019 నియోజకవర్గాల్లో పదికి పది నియోజకవర్గాల్లో గెలిచి మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత నేతలు ఎవరూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. దూరంగా ఉంటున్నారు. అంతెందుకు ముఖ్యమంత్రి సొంత మేనమామ అయిన కమలాపురం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాథ్ రెడ్డి కూడా గాయబ్ అయ్యారు.ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన పెద్దగా పార్టీ కార్యక్రమాల్లో కనిపించింది లేదు. దీంతో కడప జిల్లాపైనే జగన్ ఎక్కువ దృష్టి పెట్టాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. జమ్మలమడక నియోజకవర్గంలోనూ సుధీర్ రెడ్డి అక్కడ క్యాడర్ కు అందుబాటులో లేకుండాపోయారు. తన ఓటమిని జీర్ణించుకోలేక ఆయన గత ఏడు నెలల నుంచి పత్తా లేకుండా పోయారు. అక్కడ క్యాడర్ ఆశగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాయచోటి నియోజకవర్గంలో ముఖ్యనేత గడికోట శ్రీకాంత్ రెడ్డి కూడా పెద్దగా కనిపించడం లేదు. ఆయన ఐదేళ్లకాలంలో మంత్రి పదవిదక్కలేదన్న అసంతృప్తిలోనే ఇంకా ఉన్నట్లుంది. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత అప్పుడప్పుడు అలా కనిపించి మ.. మ అనిపించి వెళ్లిపోతున్నారు. జగన్ తో తొలి నుంచి అడుగులు వేసినఆయనకు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రయారిటీ లేదని భావించి శ్రీకాంత్ రెడ్డి మౌనంగా ఉన్నట్లే కనిపిస్తుంది. మైదుకూరు నియోజకవర్గంలో రఘురామిరెడ్డి వయసు రీత్యా కొంత పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. ఇక ప్రొద్దుటూరు నియోజకవర్గంలోనూ రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అప్పుడప్పుడూ తాను ఉన్నానంటూ మీడియా సమావేశాలతో సరిపెడుతున్నారు. ఇలా దాదాపు అన్నినియోజకవర్గాల్లోనూ నేతలు పెద్దగా కనిపించడం లేదు. అందుకే వైసీపీ అధ్యక్షుడు స్వయంగా రంగంలోకి దిగారంట. ఇడుపులపాయలో ఏర్పాటు చేసిన సమావేశంలో కార్పొరేటర్లకు ఉన్న సమస్యలేంటి అనే దిశగా జగన్ ఆరా తీసినట్లు తెలుస్తోంది. కడప కార్పొరేషన్‌గా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అక్కడ వైఎస్ ఫ్యామిలీ పెత్తనమే నడుస్తుంది. వైఎస్ హయాంలో కాంగ్రెస్ పట్టు నిలుపుకుంటే.. తర్వాత జగన్ దాన్ని కొనసాగిస్తూ వచ్చారు. కడపలో వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మేయరు సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజద్ బాషా వర్గీయులే కార్పొరేటర్లుగా ఉన్నారు. అయితే ఈ ముగ్గురి మధ్య సఖ్యత లోపం ఉంది.వైసీపీ నేతల విభేదాలను టీడీపీ క్యాష్ చేసుకునే ప్రయత్నం చేస్తుంది. ఆ క్రమంలోటీడీపీ గూటికి సుమారు 20 మంది కార్పొరేటర్లు వెళుతున్నారన్న ప్రచారం జరిగింది. వారితో కడప ఎంపీ అవినాష్‌రెడ్డి స్వయంగా రెండు సార్లు సమావేశమై బుజ్జగించే ప్రయత్నం చేశారు. ఆయనతో మీ వెంటే ఉంటామని చెప్పినప్పటికీ .. ఒకేసారి ఏడుగురు కార్పొరేటర్లు అమరావతి వెళ్లి ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో పసుపు కండువాలు కప్పుకున్నారు. అంతకు ముందే మరో కార్పొరేటర్ సిటీ కేబుల్ సూర్యనారాయణ సైకిలెక్కారు. మరో 12 మంది టీడీపీతో టచ్‌లో ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది.మేయరు సురేశ్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాల వైఖరితోనే కార్పొరేటర్లు టీడీపీలో చేరుతున్నారంటున్నారు. వైసీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డే వారిద్దరిని దెబ్బ కొట్టడానికి వాంటెడ్‌గా కార్పొరేటర్లను టీడీపీలో పంపిస్తున్నారని వైసీపీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. సొంత జిల్లా కేంద్రంలో కార్పొరేటర్లు టీడీపీలోకి వెళ్లి మేయర్ పదవి చేజారితే అది స్టేట్ ఇష్యూ అయి వైసీపీకి మరింత డ్యామేజ్ అవుతుందని జగన్ ఆందోళన చెందుతున్నారంట. అందుకే దాన్ని చక్కబెట్టాల్సిందిగా అవినాష్ కు బాధ్యతలు అప్పజెప్పారంటారు.అయితే పార్లమెంటు సమావేశాల్లో ఉన్న కారణంగా మరోసారి కార్పొరేటర్లతో ఎంపీ సమావేశం కాలేకపోయారట. ఈ నేపథ్యంలో క్రిస్మస్ వేడుకల కోసం జిల్లాకు వచ్చిన జగన్ ఎంపీ అవినాష్ రెడ్డి, మేయరు సురేశ్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ బాషాలతో కలిసి 36 మంది కార్పొరేటర్లు, వారి కుటుంబ సభ్యులు, కోఆప్షన్ మెంబర్లతో ఇడుపులపాయలో సమావేశమయ్యారు. అసంతృప్తిగా ఉన్న కార్పొరేటర్లను నేరుగా బుజ్జగించే ప్రయత్నం చేశారంటమీరు పార్టీ మారొద్దు.. మిమ్మల్ని బాగా చూసుకుంటాను.. నేను కూడా 16 నెలలు జైలులో ఉన్నా ను.. ఇప్పుడు కూడా ఎన్నో కష్టాలు వస్తాయి.. కేసులు పెడతారు. బెదిరింపులకు దిగుతారు? రాబోవు రోజుల్లో మరింత సీరియస్ గా ఉంటుంది? మీరు పార్టీలో ఉండండి.. మళ్లీ అధికారంలోకి వచ్చాక అందర్నీ బాగా చూసుకుంటానని కార్పొరేటర్లతో చెప్పారంట. 2019లో అధికారంలోకి వస్తే బిర్యాని తినిపిస్తామని చెప్పారు కదా సార్? కనీసం దాని వాసన కూడా మమ్మల్ని చూడనీయలేదు.. అధికారంలో ఉన్నప్పుడు మమ్మల్ని పట్టించుకోలేదు ?అంటూ కొందరు కార్పొరేటర్లు జగన్ ముందే ఆవేదన వ్యక్తం చేశారంట.రాష్ట్ర పర్యటనకు ముందు కడప జిల్లాలో పార్టీని వైఎస్ జగన్ సరిదిద్దుకోవాల్సి ఉంది. లేకపోతే వచ్చేఎన్నికలలో అసలుకే మోసం వచ్చే ప్రమాదం కనిపిస్తుంది. అందుకే కడప జిల్లా నేతలతో వరసగా సమావేశం అవుతూ పార్టీని బలోపేతం చేసే దిశగా జగన్ ప్రయత్నిస్తున్నారు. కడప జిల్లాలో కొత్త నాయకత్వానికి పగ్గాలు అప్పగించాలన్న డిమాండ్ కూడా వినపడుతుంది.

# లోకేష్ చేతికి సైకిల్ హ్యాండిల్...



**విజయవాడ, డిసెంబర్ 27, పెన్ పవర్:** ఎప్పుడో జరిగిందని అనుకుంటున్నా..ఇక తెలుగుదేశం పార్టీలో పూర్తిగా క్లారిటీ వచ్చేసింది. పార్టీ యావత్తూ ఇక నారా లోకేష్ చేతుల్లోనే ఉంది. పార్టీని బలోపేతం చేయడం కానీ, వచ్చే ఎన్నికల్లో గెలిపించడం కానీ ఇకఅంతా లోకేష్ మీదనే ఆధారపడి ఉంది. చంద్రబాబు నాయుడు జాతీయ అధ్యక్షుడిగా ఉన్నప్పటికీ రానున్న ఎన్నికల్లో తన కుమారుడు లోకేష్ ను ముందు పెట్టి రాజకీయాలను నడిపే అవకాశముంది. ఇప్పటికే లోకేష్ రాజకీయంగా రాటు దేలారు. ఎవరు ఏంటి? వ్యూహాలు ఏవిధంగా అమలు చేయాలన్న దానిపై ఫుల్లుగా ట్రైనప్ అయ్యారు. గత పదేళ్లుగా బ్యాక్ ఆఫీస్ లో పనిచేస్తున్నప్పటికీ 2014 తర్వాత మాత్రమే ఆయన ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినట్లయింది.అయితే అందరిలాగా ఆయన ఓడిపోయిన చోట మళ్లీ పోటీచేయకుండా వేరే చోటకు భయపడి పరుగుపెట్టలేదు. 2019 ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గంలో ఓటమి పాలయినా అదే నియోజకవర్గంలో 2024లో గెలిచిమరీ సత్తా చాటారు. ఈవిజయం లోకేష్ కు సులువుగా లభించలేదు. టీడీపీకి కూడా చాలా రోజుల తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో విజయాన్ని అందించగలిగారు. తన తండ్రి చంద్రబాబు తరహాలోనే గుంటూరు జిల్లాలోని మంగళగిరి నియోజకవర్గాన్ని లోకేష్ అడ్డాగా మలచుకోగలిగారు. ఓడిపోయిన తర్వాత ఐదేళ్లు లోకేష్ చేసిన కృషితో పాటు సేవలు కూడా ప్రజలను ఆయన వద్దకు చేర్చగలిగాయంటారు. అలాంటి లోకేష్ మొన్నటి ఎన్నికలలో గెలిచిన తర్వాత నేరుగా పాలనలో వేలు పెట్టకపోయినా.. పార్టీ వ్యవహారాలన్నీ తానే అయి చూసుకుంటున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు రికార్డు స్థాయిలో నమోదు కావడానికి కారణం లోకేష్ అని చెప్పాలి. చంద్రబాబు కంట్లో పడే కంటే ఇప్పుడు లోకేష్ దృష్టిలో పడటం మంచిదన్న అభిప్రాయం ఎక్కువ మంది పసుపు పార్టీ నేతల్లో వ్యక్తమవుతుంది. లోకేష్ తన తండ్రి లాగా పాలనపై పెద్దగా ఫోకస్ పెట్టకుండా పార్టీని బలోపేతం చేయడంపైనే దృష్టి పెట్టారు. ప్రజాదర్బార్ పేరుతో ప్రజలకు చేరువయ్యే ప్రయత్నం చేస్తున్నారు. సమస్యలను పరిష్కరించగలవన్నీ పరిష్కరిస్తుండటంతో ఆయనకు జనంలో కూడా క్రేజ్ పెరుగుతుంది. అదే సమయంలో సీనియర్ నేతలను పక్కన పెట్టి యువనాయకత్వానికి పగ్గాలు అప్పగించడం వెనక కూడా లోకేష్ ప్రమేయం ఉనట్లు చెబుతారు.. రానున్న కాలమంతా ఇక యువతరానిదేనన్న సంకేతాలను బలంగా పంపగలిగారు.ఒకరిద్దరునేతలకు మినహాయింపు ఉన్నప్పటికీ టీడీపీ ఆవిర్భావం నుంచిఉన్ననేతలందరూ దాదాపుగా కనుమరుగయినట్లే కనిపిస్తుంది. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నసమయంలో నేతల పనితీరునుకూడా బేరీజు వేసుకున్నారు. జిల్లాల్లోనూ ఏ నేత బలంగా ఎదగడానికి ఆయన అంగీకరించడం లేదు. నేత కాదు పార్టీయే ముఖ్యమన్నది లోకేష్ విశ్వసిస్తున్నారు. అందుకే బలమైన నాయకత్వంతో పాటు కొత్త నేతలను రాజకీయాల్లోకి తీసుకు రావడం మంచిదన్నభావనలో ఉన్నట్లు కనిపిస్తుంది. మంత్రి వర్గం కూర్పులోనూ లోకేష్ ముద్ర ఉందంటారు. ఇలా పార్టీ పరంగా, ప్రభుత్వ పరంగా అంతా లోకేష్ తానే అయి నడిపిస్తున్నట్లు పార్టీవర్గాలే అంటున్నాయి. ఇక చంద్రబాబు వద్ద హమారా జమానా అంటూ వెళ్లే నేతలకు మాత్రం ప్రయారిటీ ఉండదన్నది సుస్పష్టంగా తెలుస్తుంది.

# ముందుకు రాని వైసీపీ నేతలు...

**విశాఖపట్టణం, డిసెంబర్ 27 పెన్ పవర్:** వైసీపీ నుంచి జంప్ అయ్యే వాళ్లు జంప్ అయ్యారు. పార్టీలో ఉన్న నేతలు మాత్రం జెండా మోసేందుకు ఆసక్తి చూపడం లేదట. పార్టీ మారేందుకు దారులు వెతుకున్నా.. కూటమి పార్టీలు జాయిన్ చేసుకునే పరిస్థితి లేదు. పోనీ వైసీపీలోనే ఉండి కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదామంటే.. తమను ఎక్కడ కార్నర్ చేస్తారో.. ఏ కేసులో అరెస్ట్ చేస్తారో..ఏ స్కామ్‌ను బయటికి తీస్తారో అని టెన్షన్ పడుతున్నారట ఫ్యాన్ పార్టీ లీడర్లు. ఎన్నికల్లో ఘోరమైన ఓటమి తర్వాత మెల్లమెల్లగా కోలుకుంటోంది వైసీపీ. ఓ పక్క పార్టీలో నేతలు ఒక్కొక్కరుగా వెళ్ళిపోతున్నా..నిత్యం ప్రభుత్వ తప్పిదాలు ఎత్తి చూపుతూ ప్రజల్లోకి వెళ్లే ప్రయత్నం చేస్తోంది. అంతేకాకుండా కొన్ని అంశాలపై పోరుబాటకు పిలుపునిచ్చింది వైసీపీ. అయితే అధినేత పిలుపునిచ్చిన కార్యక్రమాలపై పార్టీ నేతల నుంచి డిఫెరెంట్ ఓపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి.ఇటీవల వైసీపీ అధినేత మూడు అంశాలపై నిరసన కార్యక్రమాలకు పిలుపిచ్చినా.. నేతలు అంతగా రెస్పాండ్ అవ్వడం లేదు. ఎన్నికల్లో ఓటమి తర్వాత డీలా పడిపోయిన చాలామంది నేతలు అప్పుడే నిరసన కార్యక్రమాలు అంటే ఆసక్తి చూపడం లేదట. ఇప్పటికే కొందరు మాజీమంత్రులు, కీలక నేతలు, చాలామంది మాజీ ఎమ్మెల్యేలు నియోజకవర్గాలకు దూరంగా ఉంటున్నారు. ఒకవైపు ఓటమి బాధ..మరోవైపు కేసుల భయంతో పార్టీ యాక్టివిటీస్‌ను పెద్దగా పట్టించుకోవడం లేదట ఫ్యాన్ పార్టీ లీడర్లు.రైతు సమస్యలు, ధాన్యం కొనుగోలు, విద్యుత్ చార్జీల భారం, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల వంటి అంశాలపై రాష్ట్రవ్యాప్త నిరసనలకు పిలుపునిచ్చింది వైసీపీ అధిష్టానం. అయితే ఈ నెల 13న జరిగిన ధాన్యం కొనుగోలు నిరసన కార్యక్రమానికి ఆశించిన స్థాయిలో లీడర్లు, క్యాడర్ పార్టిసిపేట్ చేయలేదు. అక్కడక్కడ మాత్రమే ధర్నాలు చేశారు నేతలు. జిల్లా కేంద్రాల్లో జరిగిన నిరసనలకు పెద్దగా రెస్పాన్స్ రాలేదని వైసీపీ నేతనే చర్చించుకుంటున్నారు. బయటికి వచ్చిన కొందరు నేతలను పోలీసులు అరెస్టు విద్యుత్ భారంపై నిరసనలకు పిలుపునిచ్చింది వైసీపీ. దాంతో పాటు ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని జనవరి 3న ఆందోళన చేయబోతున్నారు. అయితే అప్పుడే నిరసనలు, ధర్నాలు అంటే ఎలా అంటూ లోలోపల గుసుక్కుంటున్నారట పార్టీ నేతలు. ఒక పక్క ఓటమి ఎఫెక్ట్.. మరోవైపు కేసులు.. ఇలాంటి పరిస్థితుల్లో కార్యక్రమాలు అంటే కష్టం అంటున్నారట. గ్రౌండ్ లెవల్‌లో పరిస్థితి అర్థం చేసుకోకుండా నిరసనలకు పిలుపునివ్వడం సరికాదని ఒకరి దగ్గర ఒకరు గుసగుస పెట్టుకుంటున్నారట. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు మాత్రమే అయింది. ఇంకా కొంత సమయం తర్వాత ఇలాంటి కార్యక్రమాలు చేయాలని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారట కొందరు నేతలు..పార్టీ నేతలు ఎవరూ ఈ విషయాలను డైరెక్టుగా అధిష్టానం పెద్దలకు చెప్పే ప్రయత్నం చేయడం లేదు. వైసీపీ అధినాయకత్వం మాత్రం..నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఒత్తిడి తెస్తుంది. ఆరు నెలలు సమయం చాలా ఎక్కువ అని అంతేకాకుండా ప్రజలు ఈ మూడు అంశాలపై ఇబ్బందులు పడుతున్నారని.. అపోజిషన్‌గా ఆందో ళన నిరసనలు చేస్తే ప్రభుత్వంలో కదలిక వస్తుందని చెప్తున్నారట అధిష్ఠానం పెద్దలు. దీంతో అటు అధిష్టానం ఒత్తిడి ఇటు క్యాడర్ నుంచి సపోర్ట్ లేక, మరో పక్క కేసుల భయంతో సతమతం అవుతున్నారట ఫ్యాన్ పార్టీ లీడర్లు.

## ఈడీ బోర్డు ఎవరికి

**ఏలూరు, డిసెంబర్ 27, పెన్ పవర్:** ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ జోరు ఓ వైపు, ఆశావహుల్లో బేజారు మరోవైపు కంటిన్యూ అవుతోంది. ఇప్పటికే పదవులు దక్కినోళ్లు ఫుల్ జోష్‌లో ఉండగా..ఖాళీగా ఉన్న పోస్టులపై కన్నేసిన నేతలు జోరుగా లాబీయింగ్ చేస్తున్నారట. ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఛైర్మన్ పోస్ట్ కోసం పావులు కదుపుతున్న నేతల లిస్ట్ చాలా పెద్దగానే ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీలో ఏలూరు జిల్లాకు అన్యాయం జరిగిందని భావిస్తున్నారట కూటమి నేతలు. కనీసం స్థానికంగా ఉన్న ఈడా ఛైర్మన్ పదవినైనా త్వరగా భర్తీ చేయాలని కోరుతున్నారట.జిల్లాలో ఓ ఉన్నత స్థాయి ప్రోటోకాల్ పదవి ఇదే కావడంతో, ఛైర్మన్ కుర్చీలో కూర్చునేందుకు నేతలు భారీగానే క్యూ కడుతున్నారట. అయితే రెండోసారి ఈడా ఛైర్మన్ పదవి కోసం ఎమ్మార్డీ ఈశ్వరీ బలరాం జోరుగా ప్రయత్నాలు చేస్తున్నారు. మరోవైపు టీడీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులుకు ఈసారైనా న్యాయం చేయాలంటూ విజ్ఞప్తులు చేస్తున్నారట.ఏలూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈడా పరిధి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో దాదాపు అత్యధిక విస్తీర్ణంలో ఉంటుంది. అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలు కూడా ఎక్కువే. దీంతో ఈడా ఛైర్మన్ పదవి దక్కితే పంట పండినట్లేనని.. దీనికి తోడు ప్రోటోకాల్ కూడా ఉంటుందనే ఆశతో ఉన్నారట నేతలు. ప్రధానంగా మాజీ ఈడా ఛైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరీ బలరాంతో పాటు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఏలూరు జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పేర్లు తెరమీదకు రావడంతో ఈడా కుర్చీపై పోరు రసవత్తరంగా మారిందనే ప్రచారం జరుగుతోంది. జనసేన నేత రెడ్డి అప్పలనాయుడుకు ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ పదవి ఇవ్వడంతో జనసేన నుంచి ఆ పదవి రేసులో పెద్ద స్థాయి నేతలు ఎవరూ లేరంటున్నారు. దాంతో తమకే ఈ పదవి ఇవ్వాలంటూ తెలుగు తమ్ముళ్లు అధిష్టానానికి సిఫార్సులు చేయించుకుంటున్నారట.రేసులో ఉన్న మాజీ ఈడా ఛైర్మన్ మధ్యాహ్నపు ఈశ్వరీ సుదీర్ఘకాలంగా ఏలూరు మాజీ ఎమ్మెల్యే ఆళ్లనానికి సన్నిహితంగా ఉంటూ వచ్చారు. వైసీపీ హయాంలో ఈడా ఛైర్మన్‌గా పనిచేశారు. అయితే రెండోసారి ఈశ్వరీనే ఆ పదవిలో కొనసాగించేందుకు వైసీపీ అధిష్టానం అంగీకరించలేదు. దాంతో వైసీపీని వీడి ఎన్నికల ముందు టీడీపీలో చేరింది ఎమ్మార్డీ కుటుంబం.ఏలూరు ఎమ్మెల్యేగా బడేటి చంటి గెలుపునకు సహకరించడంతో, టీడీపీ అధిష్టానం కచ్చితంగా తగిన గుర్తింపు ఇస్తుందని ఎమ్మార్డీ కుటుంబం ఆశతో ఎదురు చూస్తోందట. ఇందులో భాగంగానే వైసీపీలో రెండోసారి ఆశించిన ఈడా ఛైర్మన్ పదవిని టీడీపీలో దక్కించుకునేందుకు పావులు కదుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది.ఈడా ఛైర్మన్ రేసులో మరో ప్రధాన నేత, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే, టీడీపీ జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు పేరు తెర మీదకు వచ్చింది. ఆయన ఈడా పోస్ట్ ఆశిస్తే, గన్నీని కాదని మరొకరికి దక్కదనే చర్చ గట్టిగా వినిపిస్తుంది. టీడీపీలో సుదీర్ఘ కాలంగా ఉండటం..2019 ఎన్నికల్లో ఓడినా పార్టీలోనే కొనసాగుతూ, 2024లో జనసేనకు సీటును కూడా త్యాగం చేశారు గన్ని. ఈ అంశాలు ఆయనకు ఈడా ఛైర్మన్ పదవి ఇచ్చేందుకు సానుకూలంగా కనిపిస్తున్నాయట.జిల్లాలో ప్రోటోకాల్ పదవితో పాటు ఆర్థిక లబ్ధి కలిగించే పోస్ట్ కావడంతో ఆయన కూడా ప్రయత్నలు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. గన్ని అభిమానులు మాత్రం, ఈడా ఛైర్మన్ పదవి కోసం తమ నేత ఎదురు చూడటం లేదని.. ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇస్తుందని చెబుతున్నారు.నామినేటెడ్ పోస్టుల భర్తీలో భాగంగా పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ పోస్టులు అన్నీ భర్తీ చేస్తున్న టీడీపీ అధిష్టానం ఏలూరు అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ ఛైర్మన్ పోస్టును మాత్రం పెండింగ్‌లో పెడుతూ వస్తోంది. నిజంగా గన్ని వీరాంజనేయులు ఈడా ఛైర్మన్ పదవి ఆశిస్తే, సీఎం చంద్రబాబు ఆయన్ను కాదని మరొకరికి ఇస్తారా.. లేక రెండోసారి ఎమ్మార్డీ ఈశ్వరికే ఈడా బాధ్యతలు దక్కుబోతున్నాయా.. వీరిద్దరూ కాకుండా క్యూలో ఉన్న మరికొంతమంది నేతల పరిస్థితి ఏంటి..? ఇదే ఇప్పుడు ఏలూరు పాలిటిక్స్‌లో ఆసక్తికరంగా మారింది

## ప్రైవేట్ అంబులెన్స్ దందా...

**కర్నూలు, డిసెంబర్ 27, పెన్ పవర్:** ఏపీలో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు ఇష్టారాజ్యంగా దందా నడిపిస్తున్నారు. వారికి ప్రభుత్వ ఆసుపత్రుల సిబ్బంది సహకరిస్తున్నారనే ఆరోణలు ఉన్నాయి. ముఖ్యంగా విజయవాడ, గుంటూరు, కర్నూలు, తిరుపతి, విశాఖపట్నం వంటి ప్రధాన నగరాల్లోని పెద్దాసుపత్రుల కేంద్రంగా ఈ దందా నడుస్తోందిరాష్ట్రంలోని వివిధ పెద్ద ఆసుపత్రులకు చికిత్స కోసం ఎక్కువగా పేదలే వస్తుంటారు. ఇలా వచ్చే రోగులు ఎవరైనా మృతి చెందితే.. ఆ మృతదేహాన్ని స్వస్థలానికి తరలించేందుకు ప్రైవేటు అంబులెన్స్ డ్రైవర్లు చెప్పిందే ధర అవుతోంది. వారు అడిగినంత ఇవ్వకపోతే మరో వాహనంలో కూడా తరలించకుండా చేస్తున్నారు. కొన్నిచోట్ల అడ్డుకొని గొడవలకు దిగుతున్నారు.మహాప్రస్థానాలకు చెందిన అంబులెన్సులు ఉన్నా.. అవి అందుబాటులో లేవని ఆసుపత్రుల సిబ్బందితోనే చెప్పిస్తున్నారు. బాధితులే ప్రైవేటు అంబులెన్స్‌లను ఆశ్రయించేలా చేస్తున్నారు. లోపాయికారీ ఒప్పందం చేసుకొని సిబ్బంది కూడా కమిషన్లు తీసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. దీంతో అడిగినంత ఇచ్చుకొని మృతదేహాలను స్వస్థలాలకు తరలించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందిముఖ్యంగా విజయవాడ, విశాఖపట్నం, కాకినాడ, కర్నూలు, గుంటూరు, తిరుపతి సర్వజనాసుపత్రులకు ఎక్కువగా చికిత్స కోసం వస్తుంటారు. నిత్యం వందల సంఖ్యలో రోగులు చనిపోతుంటారు. ఈ ఆసుపత్రుల్లో ఎవరు చనిపోయినా.. అక్కడ పనిచేసే సిబ్బంది క్షణాల్లో అంబులెన్స్ నిర్వాహకులకు సమాచారం ఇస్తున్నారు. దీంతో ప్రైవేట్ అంబులెన్స్ డ్రైవర్లు నేరుగా వార్డులోకి వచ్చి అంబులెన్స్ ధరలు మాట్లాడుకుంటున్నారు.అయితే.. ఆసుపత్రుల్లో మహాప్రస్థానం అంబులెన్స్‌లు అందుబాటులో ఉన్నాయి. కానీ తక్కువ ఉంటున్నాయి. దీంతో ఆ అంబులెన్స్‌లు బయటకు వెళ్లాయని, ఆరేడు గంటలు వేచి ఉండాలని సిబ్బంది చెబుతున్నారు. ఫలితంగా బాధితులు ప్రైవేటు డ్రైవర్లను ఆశ్రయిస్తున్నారు. అంబులెన్స్ డ్రైవర్లు అడిగినంత ఇచ్చి మృతదేహాలను తరలిస్తున్నారు.కరోనా సమయంలో మొదట్లో ఇలాంటి పరిస్థితులో తలెత్తాయి. దీంతో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. మృతదేహాలు తరలించేందుకు ధరల పట్టికను ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసింది. కొవిడ్ కాలం అవి అమల్లో ఉన్నా.. ఆ తర్వాత మళ్లీ వసూళ్ల దందా స్టార్ట్ అయ్యింది. ప్రస్తుతం జరుగుతున్న దోపిడీపై అధికారులు దృష్టిపెట్టాలని బాధితులు కోరుతున్నారు.

## తెరపైకి పరకామణి ఇష్యూ...

**తిరుమల, డిసెంబర్ 27, పెన్ పవర్:** తిరుమలలో జరిగిన లీలలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. అక్కడి ఓ ఉద్యోగి కన్ను శ్రీవారి హుండీపై పడింది. ఆ వ్యక్తి పెద్ద జియ్యంగార్ తరపున పని చేశాడట. ఏళ్ల తరబడి శ్రీవారి పరకామణిలో ఫారెన్ కరెన్సీ, నగలు కొల్లగొట్టాడు. అతడ్ని పట్టుకున్న అధికారులు, అతడితో రాజీ పడినట్టు తెలుస్తోంది. చివరకు దొంగిలించిన మనీ ద్వారా కూడబెట్టిన ఆస్తులను కొంతమంది అధికారులు రాయించుకున్నట్లు తెలుస్తోంది. ఇదే ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యింది.కరోనా సమయంలో జరిగిన ఈ వ్యవహారంపై చర్చ జరుగుతున్నా, ఇప్పుడు తారాస్థాయికి చేరింది. 2020-23 సమయంలో బంగారాన్ని ఎలాగైతే స్మగర్లు అక్రమ రవాణా చేస్తున్నారో, ఆ విధంగా శ్రీవారికి వచ్చిన విదేశీ కరెన్సీ(డైమండ్స్, అమెరికన్ కాయన్స్)ని నొక్కేశాడట సదరు ఉద్యోగి. హుండీకి వచ్చిన డాలర్లను మూడో కంటికి తెలీకుండా గుట్టుచప్పుడు కాకుండా దొంగలించాడు. సిబ్బంది చెక్ చేసినా ఎక్కడా దొరికేవాడు కాడట. దొంగతనం చేసిన తర్వాత కడుపులో ఉన్న సొత్తును చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి వాటిని తొలగించుకుని వచ్చేవాడని చెబుతున్నారు. దొంగిలించిన డబ్బుతో భారీగా ప్రాపర్టీలను కొనుగోలు చేశాడు. చివరకు విజిలెన్స్ అధికారులకు ఆ వ్యక్తి అడ్డంగా దొరికిపోయాడు. దీంతో ఇంటిగుట్టు బయటపడింది. విజిలెన్స్‌లో సతీష్ కుమార్ అనే వ్యక్తి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీనిపై ఎఫ్ఐఆర్ సైతం నమోదు చేశారు.పోలీసులు ఆ వ్యక్తిని అరెస్ట్ చేయలేదు. కొందరు టీటీడీ అధికారులు పోలీసులతో కుమ్మక్కై డీల్ సెట్ చేసుకున్నారన్నది ఫస్ట్ పాయింట్. ఎఫ్ఐఆర్ అయిన తర్వాత కేసు రిజిస్టర్ చేయకుండా ఈ వ్యవహారాన్ని లోక్ అదాలత్‌కు తీసుకెళ్లారు. ఆయన దొంగలించిన ఆస్తుల్లో 70 లేదా 80 కోట్ల రూపాయలను టీటీడీకి విరాళం ఇచ్చినట్టు చేశారు.అసలు కథ ఇక్కడే మొదలైంది. శ్రీవారికికి వచ్చిన డైమండ్స్, బంగారం రూపంలో వచ్చిన కానుకల విలువ దాదాపు 90 కోట్ల రూపాయలు ఉంటుందని ఓ అంచనా. ఓవరాల్‌గా 200 కోట్ల రూపాయల కానుకలు నొక్కేశాడు. ఆ మొత్తాన్ని కొందరు టీటీడీ అధికారులు, పోలీసులు, కొందరు వైసీపీ నేతలు రాయించుకున్నారన్నది ప్రధాన ఆరోపణ. దీనిపై విచారణ జరిగిపించాలన్నది టీటీడీ బోర్డు భాను ప్రకాష్ ప్రధాన డిమాండ్.ఈ వ్యవహారాన్ని టీటీడీ ఛైర్మన్‌కు ఫిర్యాదు చేశారాయన. ఇప్పుడు దీని చుట్టూనే తిరుగుతోంది. ఈ వ్యవహారాన్ని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానంటున్నారు. పరకామణి వ్యవహారం రాబోయే రోజుల్లో ఇంకెన్ని మలుపులు తిరుగుతుందో చూడాలి.

# కోహ్లీ ఒక చరిత్ర.. మీ కథనాలతో అతని ప్రతిష్టను దిగజార్చలేరు: గవాస్కర్




**హైదరాబాద్ పెన్ పవర్:** విరాట్ కోహ్లీ–సామ్ కొంటాస్ మధ్య జరిగిన గొడవను ఉద్దేశిస్తూ.. ఆసీస్ మీడియా 'ది వెస్ట్ ఆస్ట్రేలియన్' పత్రిక భారత మాజీ కెప్టెన్‌ను అవమానించేలా కథనాన్ని ప్రచురించింది. "విదూషకుడు కోహ్లీ' అనే హెడ్‌లైన్‌తో కవ్వింపు చర్యలకు పాల్పడింది. ఈ కథనాలపై భారత మాజీ దిగ్గజం సునీల్ గవాస్కర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కోహ్లి అత్యుత్తమ ఆటగాడని, ఇటువంటి కథనాలతో అతని ప్రతిష్టను ఇసుమంతైనా దిగజార్చలేరని అభిప్రాయపడ్డారు. విదూషకుడు అంటే.. హాస్యనటుడు, జోకర్, బఫూన్, హేళన చేసేవాడు అని అర్థం. ఇంకా చెప్పాలంటే.. ది వెస్ట్ ఆస్ట్రేలియన్ పత్రిక వార్తలో కోహ్లీని 'ఇండియన్ సూక్' అని సంభోదించింది. దీనర్థం ఏడుపుకుంటోడు లేదా పిరికివాడని. ఇటువంటి వార్తలు ప్రచురించి నాలుగు పత్రికలు ఎక్కువ అమ్ముకోవచ్చేమో కానీ, అభిమానుల్లో భారత క్రికెటర్‌కు ఉన్న ఆదరణను, అభిమానాన్ని ఎవరూ తగ్గించలేరని గవాస్కర్ అన్నారు. అడ్డగోలు కథనాలు ప్రచురించిన ఆసీస్ మీడియాపై అయన మండిపడ్డారు. "విరాట్ కోహ్లీ ఒక చరిత్ర. అత్యుత్తమ ఆటగాడే కాదు.. కోట్లాది మంది ద అభిమానుల ఆదరణను చూరగొంటున్నవాడు. అతనికి వ్యతిరేకంగా మీరు ఈ పనులు చేయలేరు.." అని గవాస్కర్ అన్నారు. అంతేకాదు ఆసీస్ మీడియాను ఆతిథ్య జట్టుకు 12వ ఆటగాడు లాంటి వారని గవాస్కర్ ఎద్దేవా చేశారు.

బాక్సింగ్ డే టెస్ట్ తొలిరోజు ఆటలో విరాట్ కోహ్లీ – సామ్ కొంటాస్ మధ్య గొడవ జరిగింది. పిచ్ పక్కన నడిచే సమయంలో భారత బ్యాటర్.. ఆసీస్ యువ ఆటగాడి భుజాన్ని భౌతికంగా తాకుతూ నడిచి వెళ్లడం ఈ వాగ్వాదానికి దారితీసింది. ఈ వివాదంలో ఐసీసీ మ్యాచ్ రిఫరీ ఆండీ పైక్రాఫ్ట్.. భారత స్టార్‌దే తప్పని తేల్చారు. ఈ క్రమంలో కోహ్లీకి మ్యాచ్ ఫీజులో 20 శాతం జరిమానా, ఒక డీమెరిట్ పాయింట్ విధించారు.

# వెస్టిండీస్‌తో వన్డే సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన భారత మహిళా క్రికెట్ జట్టు

**మూడో వన్డేలో 162 పరుగులకే కుప్పకూలిన వెస్టిండీస్**

**28.2 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేదించిన భారత జట్టు**

**ఆల్ రౌండర్ ప్రతిభతో అదరగొట్టిన దీప్తి శర్మ**




**హైదరాబాద్ పెన్ పవర్:** వెస్టిండీస్‌తో మూడు వన్డేల సిరీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేసింది. ఈరోజు జరిగిన మూడో వన్డేలో మొదట బ్యాటింగ్ చేసిన వెస్టిండీస్ మహిళా జట్టు 162 పరుగులకే ఆలౌట్ అయింది. 163 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ ముందు కాస్త తడబడినప్పటికీ 28.2 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి ఛేదించింది. దీప్తిశర్మ ఆల్ రౌండర్ ప్రతిభ కనబరిచింది. 48 బంతుల్లో మూడు ఫోర్లు, 1 సిక్స్‌తో 39 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచింది. బౌలింగ్‌లోనూ అదరగొట్టింది. 31 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీసింది. మరో బౌలర్ రేణుకా ఠాకూర్ 29 పరుగులు ఇచ్చి 4 పరుగులు చేసింది. భారత్ తరఫున కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ 32 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 29 పరుగులతో రాణించారు. చివరలో రిచా ఘోష్ 11 బంతుల్లో 23 పరుగులతో చెలరేగిపోయింది. గత మ్యాచ్‌లో రాణించిన స్మృతి మంధాన, హర్లీన్ డియోల్ మూడో వన్డేలో మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.

వెస్టిండీస్ తో టీ20 సిరీస్ కూడా టీమిండియా కైవసం చేసుకున్న సంగతి తెలిసిందే.

# నాలుగు వికెట్లు తీసినప్పటికీ మెల్‌బోర్న్ టెస్టులో బుమ్రా పేరిట అవాంఛిత గణాంకాలు

**టెస్ట్ కెరీర్‌లో ఒకే ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 99 పరుగులు సమర్పించుకున్న స్టార్ పేసర్**

**అంతకుముందు నమోదైన 88 పరుగుల రికార్డు బద్దలు**

**టెస్ట్ కెరీర్‌లో మొత్తం 11 సిక్సర్లు కొట్టించుకున్న బుమ్రా**

**ఒక్క మెల్‌బోర్న్ టెస్టులోనే 4 సిక్సర్లు సమర్పించుకున్న వైనం**




**హైదరాబాద్ పెన్ పవర్:** బోర్డర్–గవాస్కర్ ట్రోఫీలో భాగంగా మెల్‌బోర్న్‌లోని ఎంసీజీ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్ట్ మ్యాచ్‌లో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా మరోసారి అదరగొట్టిన విషయం తెలిసిందే. ఆసీస్ తొలి ఇన్నింగ్స్‌లో భారత బౌలర్లలో అత్యధికంగా 4 వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. టాప్ వికెట్ టేకర్‌గా నిలిచినప్పటికీ మొత్తం 28.4 ఓవర్లు వేసి 3.50 ఎకానమీతో మొత్తం 99 పరుగులు సమర్పించుకున్నాడు. దీంతో బుమ్రా పేరిట ఒక అవాంఛిత రికార్డు నమోదయింది. ఒక టెస్ట్ మ్యాచ్ సింగిల్ ఇన్నింగ్స్‌లో బుమ్రా 99 పరుగులు సమర్పించుకోవడం కెరీర్‌లో ఇదే తొలిసారి. అంతకముందు 2020లో వెల్లింగ్టన్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన టెస్టులో 88 పరుగులు ఇచ్చాడు. మెల్‌బోర్న్ టెస్టులో మరో 11 పరుగులు ఎక్కువగా సమర్పించుకోవడంతో గత రికార్డు బద్దలైంది. ఇక మెల్‌బోర్న్ టెస్ట్ మ్యాచ్ వరకు టెస్ట్ కెరీర్ మొత్తం మీద 7 సిక్సర్లు మాత్రమే సమర్పించుకున్న జస్ప్రీత్ బుమ్రా... ఈ ఒక్క మ్యాచ్‌లోనే నాలుగు సిక్సర్లు బాదించుకోవడం విశేషం. గణాంకాల పరంగా బుమ్రాకు చెత్త ప్రదర్శనే అయినప్పటికీ, ఈ మ్యాచ్ లో భారత బౌలర్లలో తాను అత్యుత్తమం కావడం గమనార్హం. కాగా, ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో నంబర్ 1 బౌలర్‌గా జస్ప్రీత్ బుమ్రా కొనసాగుతున్న విషయం తెలిసిందే.



**కరీనా కపూర్ బీచ్ సెల్ఫీలు కొత్త లక్ష్యాలను నిర్దేశించాయి.**

# తెలుగమ్మాయి సూపర్ లుక్స్



తెలుగమ్మాయి, హీరోయిన్ రమ్య పసుపులేటి.. సోషల్ మీడియాలో ఓ రేంజ్ లో సందడి చేస్తున్నారు. గ్లామర్ గేట్లు ఎత్తేసిన ముద్దుగుమ్మ.. అదిరిపోయేలా స్కిన్ షో చేస్తున్నారని చెప్పాలి. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ షేర్ చేసే ఆమె.. రోజురోజుకు తన ఫాలోవర్స్ పెంచుకుంటున్నారు. మోడ్రన్ డ్రెస్సుల్లో రమ్య అందాల ఆరబోత మామూలుగా ఉండదు. చూస్తే.. అలా చూసుకుంటూ ఉండిపోవాల్సిందే. అంతలా తన గ్లామర్ తో మైమరపిస్తున్నారు అమ్మడు. వరుస ఫోటో షూట్స్ తో కుర్రకారును తెగ ఆకట్టుకుంటున్నారు. అలా లేటెస్ట్ గా కొత్త పిక్స్ షేర్ చేయగా.. అవి సోషల్ మీడియాలో తెగ చక్కర్లు కొడుతున్నాయి. సింపుల్ మేకప్ తో ఉన్న రమ్య.. మూడు సెల్ఫీలు పోస్ట్ చేశారు. ఒక్కో పిక్ వేరే లెవెల్. ఆ చూపుకే ఫ్లాట్ అయ్యామని నెటిజన్లు చెబుతున్నారు. అట్రాక్ట్ అయిపోతున్నామని అంటున్నారు. పిక్స్ సెగలు రేపేలా ఉన్నాయని కామెంట్లు పెడుతున్నారు. లైకులు కొడుతూ.. అందాన్ని పొగుడుతూ రమ్యను ఆకాశానికెత్తేస్తున్నారు. కామెంట్ సెక్షన్ నింపేస్తున్నారు. అయితే బాలనటిగా ఇండస్ట్రీలోకి వచ్చిన రమ్య పసుపులేటి.. అనేక యాడ్స్ లో కనిపించారు. పంచాక్షరి, మహేష్ బాబు స్పైడర్ సినిమాల్లో యాక్ట్ చేశారు. ఆ తర్వాత యాక్టింగ్ ఆపేసిన ఆమె.. ఎడ్యుకేషన్ పై ఫోకస్ పెట్టారు. అనంతరం మళ్లీ సినిమాల్లోకి వచ్చారు. హుషారు సినిమాతో హీరోయిన్ గా మారారు.

డెబ్యూ మూవీతో హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ఆ తర్వాత ఆమెకు వరుస అవకాశాలు వచ్చాయి. ఫస్ట్ ర్యాంక్ రాజులో కనిపించిన రమ్య.. మోస్తరు హిట్ అందుకున్నారు. మైల్స్ ఆఫ్ లవ్ లో యాక్ట్ చేసిన అమ్మడు.. శ్రీకాంత్ లీడ్ రోల్ చేసిన చదరంగం వెబ్ సిరీస్ తో పాటు వివిధ సిరీస్ ల్లో మెప్పించారు.

రీసెంట్ గా రావు రమేష్, ఇంద్రజ జంటగా తెరకెక్కిన మారుతీ నగర్ సుబ్రమణ్యంలో నటించే ఛాన్స్ అందుకున్నారు రమ్య. అమాయకంతో పాటు కొంత తింగరితనం ఉండే రోల్ లో మెప్పించారు. ఇప్పుడు విశ్వంభరలో చిరు చెల్లెలుగా కనిపించనున్నారు. సినిమాలో మంచి స్కోప్ ఉన్న రోల్ దక్కించుకున్న ఆమె.. మూవీలో ఎలా మెప్పిస్తారో వేచి చూడాలి.



**సారా-జేన్ డయాస్ తన ఫ్యాషన్‌తో హృదయాలను ఆకర్షిస్తుంది**

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com